నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | మే19 , 2024 | www.navatelangana.com

ఇంటర్‌లో స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఉమ్మడి నల్లగొండ జిల్లా లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి తెలంగాణా గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు గిరిజన గురుకులల ఆర్సిఓ లక్ష్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరము పదవ తరగతిలో పాస్ అయిన విద్యార్థులకు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ (బాలుర) అవంతిపురం, మిర్యాలగూడ నందు ఈనెల 23న బాలురకు, 25న బాలికలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సూచించిన తేదీన విద్యార్థులు ఉదయం 9.00 గంటల కు తమ ఒరిజినల్ టిసి, మేమో, స్టడీ అండ్ కండక్ట్, కుల, ఆదాయ ధృవీకణ పత్రములు, వాటి జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డ్, 3 కలర్ పాస్పోర్ట్ సైజు ఫోటో లతో స్పాట్ అడ్మిషన్ కు హాజరు కావాలని తెలిపారు.

గీత కార్మిక పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా కుమార్

నవతెలంగాణ-చండూరు

గట్టుప్పల మండలం కేంద్రంలో పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికను నల్గొండ జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి దశరథ అధ్వర్యంలో గ్రామ పంచాయతీ వద్ద శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన పెద్దగోని కుమార్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పెద్దగోని కుమార్ మాట్లాడుతూ ఈ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కమిటీ ,సంఘ సభ్యులందరి సహకారంతో సంఘ అభివృద్ధికి ఎలాంటి వివక్ష లేకుండా పనిచేస్తానని చెప్పారు. ఈ సంఘం ఉపాధ్యక్షులుగా పెద్దగోని ముత్యాలు, కార్యదర్శిగా భీమగాని వెంకటేశం, కోశాధికారిగా మాదగాని రామస్వామి, సంయుక్త కార్యదర్శిగా పెద్దగోని యాదయ్య సభ్యులుగా నీల శంకరయ్య, పెదగోని గణేష్, బండారు మల్లేష్, పెద్దగోని రాములు, కర్నాటి అబ్బయ్య ,పెద్దగోని దేవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు పెద్దగోని ముత్యాలు, మాదగాని సత్తయ్య, భీమగాని యాదయ్య, పెద్దగోని సత్తయ్య భీమగాని మల్లేష్ ,పెద్దగోని రాఘవేంద్ర,శ్రీనివాస్,మాదగాని గోపాల్,వెంకటేష్ బండారు సత్తయ్య పెద్దగోని నర్సింహ,మునుకుంట్ల సత్తయ్య పాల్గొన్నారు.

పంచాయతీ పోరుకు సై

- పెరిగిన ఆశావాహుల సందడి
- సిద్ధమవుతున్న నాయకులు, యువత
- రిజర్వేషన్లపై సమాలోచనలు



నవతెలంగాణ-దేవరకొండ

పల్లెల్లో పంచాయతీ ఎన్నికల వేడి మొదలైంది. ఆశావాహుల సందడి పెరిగిపోయింది. ఇటీవలే పార్లమెంటు ఎన్నికలు జరగగా రాబోయేవి గ్రామపంచాయతీ ఎన్నికలే కావడంతో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో సహకరించిన నాయకులకు, యువతకు ప్రస్తుతం ఎన్నికల్లో అవకాశాలు లభించనున్నాయి. పంచాయతీ ఎన్నికల కోసం అధికారులు ఏర్పాట్ల లో ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ గత సంవత్సరం డిసెంబర్ లో జిల్లా కలెక్టర్లకు, జిల్లా పంచాయతీ అధికారులకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం గత ఫిబ్రవరి నెల 1 వ తేదీన ముగిసింది. సర్పంచుల పదవీకాలం ముగింపునకు 3 నెలలకు ముందు గా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. ఒక్కో జిల్లాలో మూడు విడతలుగా పోలింగ్ నిర్వహించాలని కమిషన్ నిర్ణయించింది. ఈ సమయంలోనైనా నోటిఫికేషన్ వస్తుందనే ఆలోచనలో అధికారులు సిద్ధమై ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో జూన్ 4వ తేదీన ఫలితాలు విడుదల కానున్నాయి. ఆ వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా పచ్చ జెండా ఊపి ఎన్నికల నిర్వహణ కోసం కసరత్తు ఇప్పటికే ప్రారంభించినట్లు తెలుస్తోంది. జూలై చివరి వారంలో గ్రామ ప్రథమ పౌరుడి ఎన్నిక ఎలక్షన్ జరిగే అవకాశం ఉంది. సెప్టెంబర్ నెల చివరి కల్లా జెడ్పిటిసి ,ఎంపీటీసీ సైతం ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 59 మండలాల్లో 1740 గ్రామపంచాయతీలు,15.146 వార్డులు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు,7.340 వార్డులు, సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు,4.322 వార్డులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు,3.484 వార్డులు ఉన్నాయి.

సిద్ధమవుతున్న గ్రామీణ నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామీణ ప్రాంతాల నాయకులు ,యువకులు ఇప్పటి నుంచి సమాలోచనలు చేస్తున్నారు. ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ వస్తుందోనని సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు. పాత రిజర్వేషన్ ఉంటుందా.... లేదా మార్పు జరుగుతుందా అని బేరీజు వేసుకుంటున్నారు. రిజర్వేషన్ల వారీగా ఎవరైతే బాగుంటుందోనని పేర్లను ఖరారు చేసుకునే పనిలో పార్టీల నాయకత్వం కూడా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటి నుంచే ఆశవాహులు రంగంలోకి దిగుతున్నారు. ఆర్థికంగా ఉన్న నాయకులను నిలబెట్టేందుకు పార్టీలు ప్రయత్నాలు సాగిస్తున్నాయి.

అధికార పార్టీ మద్దతు ఉంటేనే గెలుపు.....

రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ మద్దతు ఉంటేనే గెలుపు సాధ్యమవుతుందని, ఆ పార్టీ నుంచి టికెట్ పొందేందుకు ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలలో వ్యక్తి ముఖ్యమని ,పార్టీ కాదని మరికొందరు వాదిస్తున్నారు. ఏ పార్టీ తరపున ఎవరెవరికి పోటీ ఉంటుందో ఇప్పటి నుంచే గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. జూలై చివరి వారంలో స్థానిక సంస్థలు ఎన్నికలు ఉండవచ్చునని అధికారులు ఆశాభావం వ్యక్తం చేయడంతో పల్లెల్లో ఎప్పటి నుండే ఆశవహులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. మరికొందరు రిజర్వేషన్ అనుకూలిస్తే సర్పంచ్ నీకు, ఎంపీటీసీ నాకు అంటూ లెక్కలు వేసుకుంటున్నారు. ఏదేమైనా పార్లమెంటు ఎలక్షన్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థల సమరం ఉండడంతో గ్రామాల్లో ఓటర్లకు ఇక పండగే నన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రిజర్వేషన్లపై సమాలోచనలు

రిజర్వేషన్ అనుకూలిస్తే పోటీ చేయడానికి పెద్ద ఎత్తున నాయకులతో పాటు యువకులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం నుండి నోటిఫికేషన్ వస్తే కానీ రిజర్వేషన్ల తో పాటు పోటీపడే నాయకుల లెక్క తేలుతుంది. కొత్త పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం గతంలో ఖరారు చేసిన రిజర్వేషన్లను పదేండ్ల వరకు వర్తిస్తాయని ఉంది .ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో పాత రిజర్వేషన్లతో ఎన్నికలు జరుగుతాయా లేక కొత్త ప్రభుత్వం చట్టాన్ని మార్చుతుందా అనే అనుమానాలు ఉన్నాయి. చట్టంలో మార్పులు జరిగిన పక్షంలో జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ , బీసీ, జనరల్ రిజర్వేషన్ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత శాసనసభ ఎన్నికలలో మార్పు చేసిన ఓటర్ల జాబితాను గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రామాణికంగా తీసుకుంటారు. ఈ జాబితాను గ్రామపంచాయతీల వార్డుల వారిగా విభజించాల్సి ఉంటుంది. జాబితా తయారు చేయడంతో పాటు అభ్యంతరాలు స్వీకరించడం, తుది ఓటర్ల జాబితాను ప్రకటించేందుకు కనీసం నెల రోజుల వ్యవధి పడుతుందని అధికారులు చెబుతున్నారు. బ్యాలెట్ బాక్సుల సమీకరణతో పాటు బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఎన్నికల పనులు పూర్తి చేసేందుకు గడువు చాలదన్న భావన అధికార వర్గంలో ఉంది. దీంతో ఎన్నికలు అనుకున్న సమయంలో జరుగుతాయా లేదా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికలకు అవసరమయ్యే బడ్జెట్ పై ఇప్పటికే రాష్ట్రస్థాయిలో సమావేశం జరిగింది. జిల్లాల వారీగా ప్రతిపాదనలు ఉన్నతాధికారులు అడిగినట్లు సమాచారం.

గ్రామాల్లో రాజకీయ వేడి

ఈ ఏడాది ప్రారంభం నుండే ఎన్నికల వేడి పుట్టింది. గత రెండు నెలల నుండి ప్రారంభమైన పార్లమెంటు ఎన్నికల వేడి చల్లారకముందే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రారంభం కానున్నాయి. మండల, జిల్లా ప్రాదేశిక ఎన్నికలు వరుసగా జరగనుండడంతో గ్రామాల్లో ఏడాది పాటు ఎన్నికల పండుగ వాతావరణం నెలకొన్నది. గత ఐదేళ్లుగా పదవులకు దూరంగా ఉన్న నేతలు అప్పుడే ఎన్నికలపై దృష్టి సారించారు. క్షేత్రస్థాయిలో ఎక్కువ సంఖ్యలో బిఆర్ఎస్ కు చెందిన ప్రజా ప్రతినిధుల చేతుల్లోనే ఉండేది. కానీ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆయా పార్టీలకు చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో గతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతర పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీపడేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో ఉమ్మడి జిల్లా పరిధిలో 12 నియోజకవర్గాలు ఉండగా 11 స్థానాల లో కాంగ్రెస్ గెలవడంతో ఆ ప్రభావం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ఉంటుందని భావిస్తున్నారు.



కౌంటింగ్ విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలి

- నల్గొండ జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ లో అధికారులు, సిబంది బాగా పనిచేశారని, ఇదే ఉత్సాహంతో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొని విజయవంతం చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన సూచించారు. పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పై శనివారం నల్గొండ కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్లో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి చందన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌంటింగ్ టేబుల్ వద్ద పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అలర్ట్‌గా ఉండాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో ఏ చిన్న సమస్య తలెత్తిన వెంటనే ఆర్వో, ఏఆర్ఓ ల దృష్టికి తీసుకురావాలన్నారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్న ఎన్నికల నియమావళి కింద చర్యలు తీసుకుంటామని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొనే మైక్రో అబ్జర్వర్స్, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, కౌంటింగ్ సెంటర్ లోకి ప్రవేశించిన సమయం నుండి ఏయే స్టేజీలలో ఎటువంటి పనులు చేయాలి ఎటువంటి పనులు చేయకూడదు అనే విషయాలకు సంబంధించి ట్రైనర్ బాలు వారికి విపులంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ పులిచింతల నటరాజన్, డీఆర్డీఓ నాగిరెడ్డి,నల్గొండ దేవరకొండ, హుజూర్‌నగర్ సూర్యాపేట, చండూరు ఆర్డీవోలు, శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్ హాజరయ్యారు.

ఎఫ్‌సెట్ ఫలితాల్లో ..
ప్రగతి కళాశాలకు ఉత్తమ ర్యాంకులు






నవతెలంగాణ- నల్లగొండ టౌన్

శనివారం ప్రకటించిన ఎఫ్‌సెట్ 2024 ఫలితాలలో నల్లగొండ పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి నల్లగొండ జిల్లాలో మరి ఏ కళాశాల సాధించలేని విధంగా ర్యాంకులు సాధించి జిల్లా చరిత్రను తిరగరాశారు. కళాశాలకు చెందిన ఆర్. శ్రీనందన -747 ర్యాంకును సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఎమ్. మనోజ్ -867, ఎస్.రూపాంజలి -1545, ఆర్. చందన దుర్గ -1552, టి. మనీష్ -2189, ఎస్. అనురాధ -2329, ముక్షిత్ -2568, ఎస్. హరిచక్రవర్తి 2660, ఎమ్. సంతోష్ -4978, జస్వంత్ కుమార్ -4979, నిఖిల -5092, రమ్యశ్రీ -5510, ఇందు- 5651 యశ్వంత్-6093. దీక్షిత్ 6157, సాయి ప్రసాద్ -6499, వంశీధర్ రెడ్డి - 6697, వైష్ణవి 6885, రాముడు - 7107, కె. సంజన -7693, పి. తేజిత్ రెడ్డి -7719, యశ్వంత్ సాయి హరిహర రామసహాయం -7952, కె. నవ్యత -8347, ఆశ్రిత - 8351, శ్రావణ్ -8463, సాయి వివేక్ -9248, హనుమంతు -9330, రేవతి - 9419, బి. యశ్వంత్ రెడ్డి -9784, జి. ఆర్య నందన్ 10407, వరుస ర్యాంకులు సాధించి ప్రగతి జూనియర్ కళాశాలను జిల్లాలో అగ్రగామి కళాశాలగా నిలిపారు. 25 వేల లోపు ర్యాంకులు మొత్తం 81 మంది విద్యార్థులు సాధించి ప్రగతి జూనియర్ కళాశాలను జిల్లాలో ది బెస్ట్ కళాశాలగా నిలిపారు. ఈ సందర్భంగా శనివారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాశాల విద్యార్థులను, వారి తల్లిదండ్రు లను, అందుకు సహకరించిన అధ్యాపక బృందానికి కళాశాల చైర్మెన్ చందాకృష్ణమూర్తి, డైరెక్టర్లు ఎ. నరేందర్ బాబు, ఎస్. శశిధర్‌రావు, చందా శ్రీనివాస్ , పైళ్ళ రమేష్ రెడ్డి అభినందనలు తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణతో కూడిన ప్రణాళికబద్ధమైన విద్యాబోధన, అంకితభావం కలిగిన యాజమాన్యం ,అధ్యాపక బృందం కృషివల్ల ఉత్తమ ఫలితాలు సాధించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు.

ఎఫ్‌సెట్ లో కెఎల్ఎన్
కళాశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ





ఎఫ్‌సెట్ ఫలితాల్లో కే ఎల్ ఎం కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు కళాశాల చెందిన బి అద్విత్ కృష్ణ రాష్ట్రస్థాయిలో 275 ర్యాంక్, ఎస్ సమీర్ 1278 ర్యాంక్, పి. సంజన 4305 ర్యాంక్, ఆర్.అనిత 8448 ర్యాంకు, సిహెచ్. శృతి కీర్తన 10,690 ర్యాంకు, జె.రేణుక 14085 ర్యాంకు, జి.జ్యోతి 16,212 ర్యాంకు, ఆర్ శ్రవణ్ కుమార్ 17,865 ర్యాంకు, సిహెచ్.పవన్ కుమార్ 17 865 ర్యాంకు సాధించినట్లు కరస్పాండెంట్ కిరణ్ కుమార్ తెలిపారు. వీరితో పాటు 30 మంది 39 వేల లోపు ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థుల ను ఆయనతో పాటు డైరెక్టర్లు పిఎల్ఎన్ రెడ్డి, హనుమంత రెడ్డి, నరేందర్ రెడ్డి, చైతన్య లు అభినందించారు.



ఎఫ్‌సెట్‌లో గౌతమి విజయకేతనం

నవతెలంగాణ-నల్లగొండ

శనివారం ప్రకటించిన తెలంగాణ ఎఫ్‌సెట్ ఫలితాల్లో గౌతమి కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. కళాశాలకు చెందిన అఖిల్‌వర్మ రాష్ట్రస్థాయిలో 397వ ర్యాంకు , ఏ.అక్షిత 1450, మహ్మద్ ఉజైర్ 1745, యాస్మిన్ 2736, ఫైజా అఫిసిన్ 3020, అటిముల పూజిత 3030, గ్రీష్మ 3159, అఫియాసాదాఫ్ 3847, ఎల్.లహరి 5446, అనిఖేత్ 5967, కె.భావన 5921, సౌమ్య 6372, సాయినిఖిత 6611, నూతన్‌రెడ్డి 7616, జి.పూజిత 7682, ఎస్.మోహన్‌దీప 7799, శ్రీవల్లి 7856, హుడాజరిన్‌దేశ్‌ముఖ్ 8171, రహమాన్ 8834, కె.అనూష 8864, గాయత్రి 8870 ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను , అధ్యాపక బృందాన్ని కళాశాల యాజమాన్యం కాసర్ల వెంకట్‌రెడ్డి, చల్లా వెంకట్‌రమణ, కొమ్మిడి రఘుపాల్‌రెడ్డి, పుట్ట వెంకటరమణారెడ్డి అభినందించారు.

ప్రయాణ సమయంలో వాహన దారులు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



జిల్లాలో ఈదురు గాలులతో పడుతున్నా వర్షాల దృష్ట్యా వాహనదారులు, ప్రయాణికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని జిల్లా ఎస్పీ చందనా దీప్తి శనివారం తెలిపారు. ప్రయాణ సమయంలో రోడ్లపై వర్షం నీరు చేరడం వల్ల వాహనాలు అదుపు తప్పి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. కాబట్టి వాహనాలు అతి వేగంగా నడపవద్దు అని అన్నారు.వర్షం పడే సమయంలో ప్రయాణాలు చేయకుండా వీలైతే వాయిదా వేసుకోవాలి. వాతావరణ తడిగా ఉన్నందున కరెంట్ స్థంబాల వద్దకు వెళ్ళకుండా ఉండాలని అన్నారు. అలాగే ఈదురు గాలులు బాగా వీస్తున్న క్రమంలో వ్యవసాయ పనుల్లో ఉన్న రైతులు వర్షం పడే సమయంలో బారి వృక్షాల కింద నిలపడకూండా ఉండాలని అన్నారు. అత్యవసర సమయంలో సహాయం కొరకు డయల్ 100 కి కాల్ చేయగలరని అన్నారు.

ఖరీఫ్ సీజన్‌కు సిద్ధంగా రైతులు

- కావలసిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి
- జూన్ 1 నాటికీ రైతుబంధు ఇవ్వాలి
- రుణమాఫీ చేసిన వెంటనే తిరిగి పంట రుణాలను ఇవ్వాలి
- రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం

నవతెలంగాణ-నల్లగొండ

రైతులకు అనుకూలంగా వర్షాలు కురుస్తున్నందున రైతులంతా ఖరీఫ్ సీజన్ కు సిద్ధంగా ఉన్నారని వారికి కావలసిన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను మండల కేంద్రంలలో అందుబాటులో ఉంచి వాటిని సబ్సిడీ పై ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జూన్ ఒకటి నాటికి రైతులకు రైతుబంధును ఇవ్వాలని అన్నారు. రుణమాఫీని చేసి తిరిగి పంట రుణాలను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణాలు ఇవ్వకుండా బ్యాంకులు నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. అందువల్ల ప్రభుత్వమే చొరవ తీసుకొని రైతులకు ఇబ్బంది కలగకుండా రుణాలను ఇప్పించాలని కోరారు. అదే విధంగా రైతులు పండించిన అన్ని రకాల ధాన్యానికి 500 రూపాయలు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తడిసిన ధాన్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. భూసారం కోసం పచ్చి రొట్టె ఎరువులకు సంబంధించిన విత్తనాలు జిలుగ, జనము, పెసర, మినిము రైతులకు అందుబాటులో ఉంట్టాలని డిమాండ్ చేశారు.



కమ్యూనిస్టు పార్టీల వల్లే హక్కుల సంరక్షణ

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పేలపోలు గురవయ్య మూడో వర్ధంతి సభలో డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశంలో రాజ్యాంగం పేర్కొన్నటువంటి హక్కులు సాధించబడాలన్న అవి రక్షించబడాలన్న ఒక కమ్యూనిస్టు పార్టీల వలన సాధ్యమైతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పేర్కొన్నారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని జప్తిరప్పగూడెం గ్రామంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు పేలాపోలు గురవయ్య రెండో వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా గురువయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురవయ్య ఆశయ సాధన కోసం ప్రాంతంలో ఉన్నటువంటి పేద ప్రజానీకం అందరు కృషి చేయాలన్నారు. దేశంలో సమ సమాజ స్థాపన ఒక ఎర్రజెండా పార్టీల వల్లనే సాధ్యమైతుందన్నారు. అలా ప్రపంచంలో అనేక ప్రజా ఉద్యమం నిరూపణ జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, మండల కమిటీ సభ్యులు ఉన్నం వెంకటేశ్వర్లు, చలపతిరావు, శాఖ కార్యదర్శి నాగయ్య మాజీ ఎంపీపీ షైక్ జిందా, నాయకులు పేలాపోలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగరాజు, జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సెట్ లో ఎస్ఆర్‌కు ఉత్తమ ర్యాంకులు

నవతెలంగాణ-నల్లగొండ




టీఎస్ ఎఫ్‌సెట్ పరీక్ష ఫలితాల్లో ఎస్ఆర్ విద్యార్థి ఓవరాల్ 9వ ర్యాంక్, 24వ ర్యాంక్ సాధించగా, నల్లగొండ క్యాంపస్ విద్యార్థులకు అత్యుత్తమ ర్యాంకులు వరించాయి. శనివారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో ఎస్ఆర్ కాలేజ్ నల్గొండ విద్యార్థులు సత్తా చాటారు. ఇంజినీరింగ్ విభాగంలో ఎం. వైశాలి 3422, మెడికల్ విభాగంలో %ూ%.శ్రీజ 1410 ,భరత్ 3500, దివ్య 4269, విన్సీ 6738, వర్షిత 8581, కౌసర్ 9467 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా నల్లగొండ జోనల్ ఇంచార్జి దోనాలా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ అధ్యాపక బృందం, విద్యార్థుల క్రమ శిక్షణ వల్లే ఈ ఫలితాలు సాధ్యం అయ్యాయి అన్నారు. వీరిని ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి, అసిస్టెంట్ జోనల్ సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ కిషోర్ కుమార్ ,రాజాశేఖర్ రెడ్డి, కమలాకర్, ఏఓ సరితా రెడ్డి, అధ్యాపకులు అభినందించారు



క్రీడలతోనే మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ యువజన నాయకులు బింగి మహేష్ అన్నారు శనివారం మండలంలోని తొండలవాయ్ గ్రామంలో యువతకు క్రికెట్ కిట్ ను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడాల ద్వారా యువతకు స్నేహ భావం పెరుగుతోందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుశల్ రెడ్డి బెల్లి స్టాలిన్ పాల్గొన్నారు.

పశువులకు వర్షపునీరు తాగించొద్దు: డాక్టర్ పెంటయ్య

నవతెలంగాణ-చింతలపాలెం

పశువులకు వర్షపు నీరు తాపించొద్దని, జొన్న పిలకలు మేపవద్దని జిల్లా పశు వైద్య, పశు సంవర్థశాఖ సహాయకుడు డాక్టర్ పెంటయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని యర్రకుంట తండ గ్రామంలో శుక్రవారం వాంకుడొతు బాలాజీ, యలమంద, బోడక గొర్రెలు, మేకలు మెతుకు పోయిన సమయంలో ఐదు మేకలు అస్వస్థతకు గురై చనిపోవడంతో పశు వైద్యులు డా మధు సంప్రదించగా 30 మేకలకు వైద్యం అందించారు.కావున శనివారం వాటిని పరిశీలించి గొర్రెలు, మేకల కాపర్లకు వర్షపు నీరు, జొన్న పిలకలు, గడ్డి పిలకలు మేపవద్దని సలహాలు, సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డా మధు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ కూలీ మృతి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ఉపాధి హామీ కూలీ మృతి చెందిన సంఘటన సూర్యాపేట మండలపరిధిలోని సపావత్ తండా గ్రామ ఆవాసం జేతునాయక్ తండాలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జేతునాయక్ తండాకు చెందిన రమావత్ సేవానాయక్ (68) తండాలోని చెరువులో జరుగుతున్న చెరువు మట్టి పూడిక తీత పనులకు వెళ్లి కూలీలతో కలిసి పని చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. తోటి కూలీలు వెంటనే సేవానాయక్‌ను సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు.అప్పటికే సేవానాయక్ మృతి చెందినట్టు నిర్ధారించారు.సేవానాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



వెంకటయ్య మృతి టీడీపీకి తీరని లోటు

నవతెలంగాణ-చిలుకూరు

కోడారు వెంకటయ్య (55)మృతి తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలకు తీరని లోటు అని వైస్ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొడారు వెంకటయ్య గుండెపోటుతో మృతి చెందడంతో అతని భౌతికకాయాన్ని సందర్శించి ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ పార్టీకి,కార్యకర్తలకు చేదోడు వాదోడుగా ఉంటున్న వెంకటయ్య మృతి చెందడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొల్లు నర్సయ్య, మండల అధ్యక్షులు సాతులూరి గురవయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కొండ సోమయ్య, గుండు వీరబాబు, ఎస్‌కె మస్తాన్ పాల్గొన్నారు.

అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్రంలో పండించిన అన్ని రకాల వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లాకేంద్రంలోని విక్రమ్ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రెండురోజుల కింద సీఎం రేవంత్‌రెడ్డి కేవలం సన్నవడ్లకు మాత్రమే క్వింటాకు రూ.500 బోనసు ఇస్తామనడం ఆశ్చర్యంగా ఉందన్నారు.ఇప్పటికే అకాల వర్షాల వల్ల ఐకేసీసెంటర్లలో ఉన్న ధాన్యం కొనడంలో ఆలస్యంజరిగి ధాన్యమంతా తడిసి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎర్ర అఖిల్, , డివిజన్ నాయకులు ఎస్‌కె.సయ్యద్, పిడమర్తి లింగన్న, భిక్షం పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని డిస్కం ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని జాన్‌పహాడ్ రోడ్ నందు రోడ్ వెడల్పులో భాగంగా నేరేడుచర్ల టౌన్-1 ఫీడర్ కింద విద్యుత్‌స్తంభాలు మార్చుతున్నందున ఉదయం 8-00 గంటల నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఏరియాస్పత్రిలో బాలింతలకు చీరలు, పండ్లు పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని వాసవి మాత జయంతి ఉత్సవాల సందర్భంగా వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా కామిశెట్టి శ్రీకాంత్ సౌజన్యంతో ఏరియాస్పత్రిలో బాలింతలకు చీరలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు స్రవంతి, కోశాధికారి తమ్మన సుజాత నాల్గో వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటినాగేశ్వరరావు మాట్లాడుతూ వాసవి వనితక్లబ్ ఆధ్వర్యంలో పేదలకోసం పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమిశెట్టి స్రవంతి వాసవి క్లబ్ అధ్యక్షుడు ఉప్పలరామ్ నరేష్,కోశాధికారి ఉప్పలంచు సతీష్, నాల్గో వార్డు కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు ,ఊరేవెంకయ్య తమ్మన నాగేశ్వరరావు,చేపూరి అనంతరాములు, శ్రీను,మాశెట్టి చిరంజీవి, పృథ్వీ పాల్గొన్నారు.



భక్తిశ్రద్ధలతో వాసవిమాత జయంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

వాసవిమాత జయంతిని నేరేడుచర్లలో శనివారం వాసవి వనితక్లబ్‌ల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేకపూజలు చేశారు. జోన్‌చైర్మెన్ కొత్త లక్ష్మణ్ పద్మ దంపతులు విరాళంగా ఇవ్వగా ప్రసాదాలు, చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మీనారాయణ, జోన్ చైర్మెన్ వీరవల్లి శ్రీలత, వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి లక్ష్మీ నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరు శ్రీనివాస్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గెల్లిలక్ష్మీ ప్రసన్న, ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, సోమప్ప ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ రాచకొండ శ్రీనివాసరావు, మాజీ జోన్ చైర్మెన్ గెల్లి మహాలక్ష్మి, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, ఊటుకూరి నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల్ల పరిధిలోని లింగాల గ్రామంలో స్వయం కృషి సోసైటీ, ది రైట్ వే ఆఫ్ గ్లోబల్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో, కామినేని హాస్పిటల్ నార్కట్‌పల్లి వారి సౌజన్యంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంగరి గోపికృష్ణ శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చింది. ఈ సందర్భంగా నిర్వాహకులు దొంగరి గోపి వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.అందరికి ఉచితంగా వైద్యం అందించాలనే లక్ష్యంతో శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు.సుమారుగా 250 మంది ఉచితంగా చికిత్స తీసుకున్నారని, 72 మందికి శస్త్రచికిత్స నిమిత్తం సిఫారసు చేశామని పేర్కొన్నారు.'మానవ సేవే మాధవ సేవ'అనే నినాదంతో భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూకూరి గాంధీ, పాల్వాయి ప్రభాకర్, స్వయంకృషి జీఎం గడ్డం సాంబశివరాం, డైరెక్టర్ సామేల్, చీఫ్ కో ఆర్డినేటర్ జిల్లేపల్లి జాషువా, గ్రామస్తులు నల్లపు శ్రీను, యరమాద శంకర్, రణపంగ విద్యాసాగర్, శేఖర్, లొడంగి నగేష్, ఏసురాజు కృష్ణయ్య ఎంఎల్‌ఏ దుర్గయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు వైద్య సేవలందించిన ఆర్ఎంపీ ఉపేందర్

నవతెలంగాణ-తుంగతుర్తి

ఐదు దశాబ్దాల కాలం గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజానీకానికి వైద్య సేవలు అందించి,తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా తనకంటూ ఒక ప్రత్యేకతను నిలుపుకున్న ఆర్ఎంపీ ఉపేందర్ శుక్రవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన తుంగతుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.ఆర్ఎంపీ ఉపేందర్ మృతి చెందిన సంఘటన నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యావత్ ప్రజానీకాన్ని దుక్కసాగరంలో ముంచివేసింది. ఎంతో మందిని ప్రాథమిక వైద్యం నేర్పి ఆర్ఎంపీలుగా తీర్చిదిద్దిన ఘనత కూడా ఉందన్నారు.ఆయన మృతదేహాన్ని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు,టీపీసీసీ సభ్యులు గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు,మండలఅధ్యక్షులు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు రాంబాబు,సొసైటీ వైస్‌చైర్మెన్ మోడెం శ్రీలత ఉపేందర్, పప్పుల వెంకన్న సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.



ఎమ్మెల్సీ ఎన్నికలలో మధ్య వేలికి ఇంకు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్రంలో ఈ నెల 13న లోక్‌సభ ఎన్నికల్లో ఓటరుకు ఎడమ చేతి చూపుడు వేలుపై ఇదివరకే ఇన్ డిలేబుల్ ఇంక్ పెట్టడం జరిగిందని,మరలా ఈ నెల 27న జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఉన్నందున ఆ ఎన్నికలలో పాల్గొనే పట్టభద్రులు ఓటు వేసినట్టయితే వారి చూపుడువేలు బదులుగా మధ్య వేలికి ఇండెలిబుల్ ఇంకు సిరాగుర్తు పెట్టాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి 49కే ప్రకారం వేలు నియమం మిస్‌అయితే 1961 వర్తింపజేయడం జరుగుతుందని కలెక్టర్ ఎస్.వెంకట్రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రొసిడింగ్ అధికారి లేదా పోలింగ్ అధికారి ఎమ్మెల్సీ ఉపఎన్నిక అప్పుడు ఓటరు ఎడమ చూపుడు వేలును పరిశీలించి ఇంకు పెట్టాలని తెలిపారు.

స్వామివారి కల్యాణానికి హాజరుకావాలని మంత్రి ఉత్తమ్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని ఎర్రవరంలో కొలువుదీరిన దూళ్లగుట్ట శ్రీబాల ఉగ్రలక్ష్మీ నరసింహాస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి,ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం వారికి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ నెల 21 నుండి 23 వరకు కల్యాణ వేడుకలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రికి తెలిపారు.కల్యాణ వేడుకలను హాజరవుతానని మంత్రి తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవఅధ్యక్షులు భాషబోయిన భాస్కర్‌రావు,పీఏసీఎస్ చైర్మెన్ నలజాల శ్రీనివాసరావు, షేక్ లతీఫ్, వేమూరు మధు, వీరేపల్లి నాగేంద్రప్రసాద్, బెల్లంకొండ ఉపేందర్, రావుల వెంకటేశ్వర్లు, వల్లెపు సుదర్శన్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అకాలవర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- నష్టపరిహారం చెల్లించాలి
- నష్టపోయిన పంటలను అధికారులు అంచనా వేయాలి
- సీపీఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



మూడు రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యం కారణంగా అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన పార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.మూడు రోజులుగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల ఐకేపీకేంద్రాలలో, వ్యవసాయ మార్కెట్‌లలో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వరికి ఎకరాకు రూ.30వేల చొప్పున నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కోరారు.వరి పంటతో పాటు జిల్లావ్యాప్తంగా పండ్ల తోటలు విస్తారంగా ఉన్నాయని, ముఖ్యంగా ఇటీవల వరుసగా వస్తున్న గాలి దుమ్ముల మూలంగా మామిడి, సపోట, బొప్పాయి, తదితర పంటలు ఈదురు గాలులకు నేలమట్టమై తీవ్ర నష్టం వాటిలిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారులతో నష్టపోయిన వరి, ఇతర పండ్ల తోటల రైతుల వివరాలు సేకరించి తగిన విధంగా నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా స్పందిస్తున్నందున ప్రభుత్వ అధికారులు సమగ్ర దర్యాప్తు చేసి నష్టపోయిన పంటలను అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి అందించాలని రాతపూర్వక నివేదిక అందజేయాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులను కాపాడాలన్నారు. సన్నరకం దొడ్డు రకం అని తేడా లేకుండా రూ.500 రూపాయలు బోనసును వెంటనే అందజేయాలని కోరారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లాపల్లి నర్సింహారావు, వేల్పుల వెంకన్న, దండా వెంకట్‌రెడ్డి, కొప్పుల రజిత, వీరబోయిన రవి, మేకనబోయిన శేఖర్, ఎల్గూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 5 నాటికి

విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ అందజేయాలి

- 53,234 మంది విద్యార్థులకు రెండు జతలు
- కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ అందజేయాలని కలెక్టర్ తెలిపారు.శనివారం సూర్యాపేట జమ్మిగడ్డలో గల గోపాలపురం కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.జూన్ 5వ తేదీ కల్లా ప్రతి విద్యార్థికి ఒక జత అందజేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఇక్కడ 2255 మంది పిల్లలకు యూనిఫామ్ అందజేస్తామని ఏపీడీ రామ్‌సురేష్ కలెక్టర్‌కు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా స్వశక్తి కుట్టుకేంద్రాల ఏర్పాటు చేసిందన్నారు.ఎస్‌హెచ్‌జీ మహిళల ద్వారానే స్కూల్ యూనిఫామ్స్ కుట్టించి ప్రభుత్వ పాఠశాలలకు సప్లై చేస్తామన్నారు.అప్పుడే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా స్వయంశక్తి ద్వారా పిల్లల యూనిఫామ్స్ కుట్టిస్తున్నట్టు తెలిపారు.మహిళలు ఉపాధి కోసం బయటకు వెళ్లే అవసరం లేకుండా మంచి అవకాశం ప్రభుత్వం కల్పించిందని,దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, నాణ్యమైన మెటీరియల్ వాడుతూ యూనిఫామ్ కుట్టాలని తెలిపారు. కేంద్రంలో యూనిఫామ్ కుడుతున్న ఫాజియా, అన్నపూర్ణలో కలెక్టర్ మాట్లాడారు.ఈ అవకాశం ప్రభుత్వం కల్పించడం వలన ఎంత ఉపాధి పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు.జిల్లాలోని 53,234 విద్యార్థులకు జూన్ 12 నాటికి రెండు జతలయూనిఫామ్స్ 1,0 6,468 యూనిఫామ్స్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్‌రాజు,అడిషనల్ డీఆర్డీఏ సురేష్,డీపీఎం అంజనేయులు,ఏపీఎం వెంకయ్య, సీసీలు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.





గ్రామపంచాయతీ ఆకస్మిక తనిఖీ

- జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌కుమార్

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని ఎర్రపాడు గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం మురికికాల్వలను, వీధుల, పరిసర ప్రాంతాల పరిశుభ్రతను పంచాయతీ ఆవరణలో పెంచుతున్న నర్సరీ మొక్కలను పరిశీలించారు.నర్సరీలో పెంచిన ప్రతి మొక్కను నాటి సంరక్షించే బాధ్యత గ్రామపంచాయతీ సిబ్బందిపై ఉందని గుర్తు చేశారు.వారి వెంట పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సిమెంట్ పరిశ్రమ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలి



నవతెలంగాణ-చింతలపాలెం

సిమెంట్ పరిశ్రమ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ వట్టెపు సైదులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జువారి సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సమావేశం శౌరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను మాట్లాడారు.సిమెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఏమాత్రం రక్షణ కల్పించడంలో పరిశ్రమ యాజమాన్యం వైఫల్యం చెందుతున్నారని విమర్శించారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ పెట్టుబడిదారులకు అనుగుణంగా చట్టాలను తీసుకొచ్చారన్నారు.దేశవ్యాప్తంగా సిమెంట్ పరిశ్రమలు పనిచేసే కార్మికులకు న్యాయమైన కోరికలను తీర్చాలని డిమాండ్ చేశారు.షెడ్యూల్ పరిశ్రమ కార్మికులకు ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లేబర్‌లను అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదనవ్యక్తంచేశారు.46 కార్మిక చట్టాలను నాలుగులేబర్ కోడ్‌లు తీసుకొచ్చి బీజేపీ ప్రభుత్వం కార్మికులపై సవితి తల్లి ప్రేమ చూపుతుందన్నారు.ఈ చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించడంలో సీఐటీయూ అగ్రభాగాన ఉందన్నారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమల వేలాదిమంది పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు చాలీచాలని వేతనాలతో కార్మికులను శ్రమ దోపిడీ గురి చేస్తున్నారన్నారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులు జార్ఖండ్, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్, వివిధ రాష్ట్రాల కార్మికులతో వెట్టి చేయించు కుంటున్నారని తెలిపారు. జువారి సిమెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచకపోగా, వారిపై యాజమాన్యం కాంట్రాక్టర్ అనేక ఒత్తిళ్లకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికే సుప్రీంకోర్టు తీర్పును కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని తీర్పునిస్తే పరిశ్రమ యాజమాన్యం ఇవ్వడం లేదన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.హుస్సేన్, జయరాజు, జోజప్ప, రవి, శ్రీను, వెంకయ్య, నాగయ్య వీరబాబు, రాంబాబు, భాగ్యరాజు, రవి, సాంబ, నాగరాజు, శ్రీను, రవి, వెంకయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



19న బీఆర్ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 19న తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో జరిగే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన మున్సిపల్ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇందుకోసం తిరుమలగిరి తోపాటు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్‌తో పాటు ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి హాజరుకానున్నారన్నారు.ఈ సమావేశానికి మండలపరిధిలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు,పట్టభద్రులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ తిరుమలగిరి మండల శాఖ ప్రధాన కార్యదర్శి తెడ్డు భాస్కర్, జిల్లా నాయకులు దూపటిరవీందర్, మాజీ గ్రంథాలయ చైర్మెన్ మోడపు సురేందర్, మాజీ సర్పంచులు ధరావత్ దేవానాయక్, యాకోబునాయక్, ఆనగందులమల్లేష్, ఎర్రగణేష్, కందుకూరిబాబు,గిలకత్తులనాగరాజు, కారుపోతుల నరేష్,ఎర్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జనఆరోగ్య సమితి సమావేశం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్‌సీ) శనివారం ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో 'జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు.పలు అంశాలపై చర్చించారు.పీహెచ్‌సీ నిర్వహణలో భాగంగా కొత్త పరికరాలు కొనుగోలు, మెయింటనెన్స్, ల్యాబ్, శానిటరీ, ఎలక్ట్రికల్, తదితర వాటిని కొనుగోలు చేసేందుకు ఈ సమావేశంలో ఆమోదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి స్రవంతి, స్టాఫ్‌నర్స్ సుజాత, పీహెచ్ఎన్ అనంతలక్ష్మీ, హెచ్ఈఓలు చంద్రశేఖర్, శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు సైదయ్య, శ్రీలక్ష్మీ, యుడీసీ త్రినాథ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వెంకటమ్మ, అనిషా, సంఘబంధం లీడర్లు సరిత, మమత తదితరులు పాల్గొన్నారు.

జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

- టీజీపీఎస్సీ చైర్మెన్ మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జూన్ 09న నిర్వహించే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లు సన్నద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మెన్ మహేందర్‌రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రీజినల్ కో ఆర్డినేటర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 9న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ -01 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు.ఎటువంటి పొరపాట్లు జరుగకుండా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.జూన్ 09న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని, చీఫ్ సూపరింటెండెంట్ మానిటరింగ్ చేసే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షాకేంద్రాల్లో అభ్యర్థులకు అసౌకర్యాలు కలగకుండా ప్రతి రూమ్‌లో విద్యుత్ సౌకర్యం, తాగునీరు ఏర్పాటు చేయాలని పరీక్షకు రెండు రోజుల ముందే పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పరీక్షాకేంద్రాల్లోని గోడలపై ఎలాంటి మ్యాపులు, పట్టికలు, గడియారాలు, ఇతరత్రా లేకుండా చూడాలన్నారు.ప్రతి గదిలో సరైన లైటింగ్, ఫ్యాన్లు సక్రమంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి గదిలో సీసీ కెమెరా ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు.వికలాంగ అభ్యర్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్‌ను కేటాయించాలని, పరీక్షాకేంద్రం ఆవరణలో సుమారు మూడు కిలోమీటర్ల పరిధిలో జీరాక్స్ సెంటర్లు తెరుచుకోకుండా చూడాలన్నారు.144 సెక్షన్ విధించి 100 మీటర్ల దూరం వరకు ఇతరులను రానివ్వకూడదని పేర్కొన్నారు. అత్యవసర చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రతి పరీక్షాకేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.కచ్చితంగా మహిళలను పరిశీలించేందుకు మహిళా కానిస్టేబుల్‌ను విధులలో ఉంచాలని ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచీలు, బ్లూటూత్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షాకేంద్రాల్లో అనుమతి ఇవ్వొద్దన్నారు. అభ్యర్థులు మాస్‌కాపీయింగ్‌కు పాల్పడకుండా పోలీసు శాఖ నుంచి ఎస్‌హెచ్‌ఓ స్థాయి అధికారి పరీక్ష పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షించాలని తెలిపారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్‌ను ఏర్పాటు చేసి క్లోజ్డ్ వాహనంలో పోలీస్ ఎస్కార్ట్ ద్వారా ప్రశ్నాపత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ ఎస్కార్ట్ ద్వారా తిరిగి స్ట్రాంగ్ రూమ్‌కు ప్రశ్నాపత్రాలను తరలించాలన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ రూట్ అధికారులను నియమించి పరీక్ష జరిగే రోజు రూట్ అధికారులకు వారి వారి రూట్లలో పంపించాలని తెలిపారు. బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేసుకోవడం జరుగుతుందని ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ అనుసరించాలన్నారు. రీజినల్ కోఆర్డినేటర్‌లు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడానికి సిబ్బంది నియమించి వారికి తగిన శిక్షణ ఇవ్వాలని కోరారు. అభ్యర్థులను పరీక్షాకేంద్రాల లోపలికి ఉదయం 09:30నుండి అనుమతించాలని, అభ్యర్థులు చెప్పులు మాత్రమే వేసుకొని రావాలన్నారు.ఓఎంఆర్ షీట్ నింపడంలో అభ్యర్థులు హాల్ టికెట్‌లో పేర్కొనబడిన సూచనలు క్షుణ్ణంగా పరిశీలించుకుని పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు.పరీక్షకు ముందు బబ్లింగ్ గురించి అభ్యర్థులకు తెలియజేసి,టీజీపీఎస్‌సీ నియమ, నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంగా పనిచేసే గ్రూప్ 01 ప్రిలిమినరీ పరీక్షలను విజయవంతంగా నిర్వహిం చాలని టీజీపీఎస్‌సీ చైర్మెన్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 32 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 9,725 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడిషినల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, సూపరింటెండెంట్ పద్మారావు పాల్గొన్నారు.



ఎఫ్‌సెట్ ఫలితాల్లో శ్రీ వైష్ణవి ప్రభంజనం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్




శనివారం ప్రకటించిన ఎంసెట్ 2024 ఫలితాల్లో భువనగిరి పట్టణ కేంద్రంలో ఉన్న శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఆయేషా బేగం ఇంజనీరింగ్ విభాగంలో 10285 ర్యాంకు సాధించగా, రాంపల్లి కీర్తి అగ్రికల్చర్ ఫార్మసీ విభాగంలో 9429 ర్యాంకు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ మధిర మల్లేశం తెలిపారు. ఈ ఫలితాల్లో రాష్ట్ర ర్యాంకులు సాధించడం ఎంతో అభినందనీయమని తెలియజేశారు.ఎంసెట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు.

ధన్వంతరి ఆలయంలో ప్రభుత్వ విప్ పూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం సైదాపూరం శనివారం, ధన్వంతరి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలోని నిర్వహిస్తున్న హెూమంలో పాల్గొన్నారు. బీర్ల ఐలయ్య కి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, మాజీ ఉపసర్పంచ్ దుంబాల సురేఖ వెంకటరెడ్డి, శిఖ ఉపేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నికల చుట్టూ తిరిగినా వెంటనే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారం కోసం ఆలోచన చేయాలని ప్రజా ప్రయోజనకర పథకాలను అమలు అయ్యే విధంగా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. శనివారం సుందరయ్య భవనంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో చెరుపల్లి మాట్లాడుతూ... అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను మర్చిపోయి ఎన్నికల చుట్టూ తిరిగి కాలయాపన చేసి ప్రస్తుతం ప్రజా సమస్యలను పక్కన పెట్టిన పరిస్థితి కనిపిస్తుందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. అకాల వర్షం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వరి ధాన్యం నీట మునిగి ఆరుగాలం కష్టపడి పండించిన పంట నష్టం జరగడంతో రైతులు ఆవేదనకు గురి అవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో బోనస్ 500 రూపాయలు ఇస్తామని చెప్పిన ఇప్పుడు ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అదేవిధంగా అనేకమంది రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం మీద నమ్మకంతో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేసి గిట్టుబాటు ధర ప్రకటించి అదనంగా ఇచ్చిన హామీ 500 రూపాయల బోనస్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకపోతే రైతాంగం ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందని రైతులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు. రైతుల, కార్మికుల, వ్యవసాయ కూలీల, విద్యార్థి యువజన సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఒక ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ పథకాల అమలు జరగకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక మార్కెట్ యార్డులలో వేల క్వింటాల ధాన్యం తడిసి రైతులు కన్నీరు పెడుతున్నారన్నారు. వారిని ఆదుకునే వారు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి నష్టపోయిన రైతాంగానికి ఎలాంటి హామీ రాలేదన్నారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతందానికి నష్టపరిహారం చెల్లించి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, బబ్బురు పోశెట్టి, జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేష్, మాయ కృష్ణ, దోడ యాదిరెడ్డి, పగిల్ల లింగారెడ్డి, బండారు నరసింహ, బొల్లు యాదగిరి, బోలగాని జయరాములు, గుండు వెంకటనర్సు, ఎంఏ ఇక్బాల్, గడ్డం వెంకటేష్, రాచకొండ రాములమ్మ వనం ఉపేందర్, మండల కార్యదర్శిలు ధూపటి వెంకటేష్, పోతరాజు జహంగీర్, రేకల శ్రీశైలం, వేముల బిక్షం, బుర్రు అనిల్, నూకల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రూప్1 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మెన్ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మెన్ ఎం.మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లుకు, పోలీసు సూపరింటెండెంట్లకు సూచించారు. శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లతో వచ్చే జూన్ 9 వ తేదీన నిర్వహించబడే టీఎస్‌పీఎస్‌సీ గ్రూప్ -1 ప్రిలిమనరీ పరీక్షకు చేపడుతున్న ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్ష నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రతి జిల్లాకు పరీక్షల నిర్వహణకు ఒక రీజనల్ కోఆర్డినేటను నియమించడం జరిగిందని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, రీజనల్ కోఆర్డినేటరు జాయింట్ కస్టోడియన్ గా ఉంటారని, వీరికి పోలీసు నోడల్ అధికారి సహకరిస్తారని, ప్రతి సెంటకు ఒక డిపార్టుమెంటల్ అధికారిని నియమించాలని, తహశీలుదారు స్థాయి అధికారిని ఫ్లయింగ్ స్క్వాడ్స్ గా, ప్రతి వంద మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారిని నియమించాలని, ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఎవరు కూడా ఎలక్ట్రానిక్ వస్తువులు, గాడ్జెట్స్, సెల్ ఫోన్స్ వెంట తీసుకురాకుండా తనిఖీలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష రోజు 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని, అన్ని జీరాక్సు షాపులు బంద్ చేసి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీజనల్ కోఆర్డినేటర్లకు, సెంటర్ అబ్జర్వర్లకు, డిపార్టుమెంట్ ఆఫీసర్లకు, పోలీస్ నోడల్ అధికారులకు ఈనెల 22 వ తేదీన హైదరాబాదులో కూకట్ పల్లి జేఎన్టీయూ కాంప్లెక్స్ లోని యు.జీ.సి. ఆడిటోరియంలో బయోమెట్రిక్ విధానంపై శిక్షణ అందిస్తామని తెలిపారు. జూన్ 9 వ తేదీన ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 9-00 గంటల నుండే కేంద్రాలలోనికి అనుమతించడం జరుగుతుందని, 10క్ష00 గంటలకు గేట్లు మూసివేయాలని, ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించడం కుదరదన్నారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టిక్కెట్ తో పాటు ఫోటో ఐడెంటిటీ కార్డు తీసుకురావాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె గంగాధర్, అధికారులు పాల్గొన్నారు.

సబ్సిడీ పై జీలుగ ,జనుము విత్తనాలు పంపిణీ

నవతెలంగాణ-మోటకొండూర్



సబ్సిడీ పై జీలుగ ,జనుము విత్తనాలు అందజేస్తున్నట్లు చాడ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము రైతులకు సబ్సిడీ పైన పచ్చి రొట్ట విత్తనాలు అందజేస్తుందని పేర్కొన్నారు.తొలకరి వర్షాలు పడిన వెంటనే వరి వేసుకునే నేలలో రెండున్నర ఎకరాలకు 30 కిలోల చొప్పున ఎకరానికి 12 కిలోలు విత్తనాలు నేలలో వెదజల్లాలని తెలిపారు. 25 నుండి 30 రోజులకు ఈ పంట పూతదశకు వస్తుందని, నాటు వేసుకునే ముందు ఈ పచ్చి రొట్ట పైరును భూమిలో కలియదున్నాలని పేర్కొన్నారు. ఈ పచ్చి రొట్ట పైరు వేసుకోవడం వల్ల భూసారం బాగా పెరుగుతుందని, చవుడు నేలల్లో వేసినట్లయితే చౌడు తగ్గిపోతుందని పేర్కొన్నారు.ఒక ఎకరానికి 10 టన్నుల పశువుల పెంట పోసినంత బలము భూమికి లభిస్తుందని తెలిపారు.

అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



ఎన్నికలకు ముందు కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా అన్ని రకాల వడ్లకు మద్దతు ధరతో పాటు, ఇస్తామన్న బోనస్ రూ.500లు చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు వచ్చే ఖరీఫ్ నుంచి వరికి క్వింటాల్ రూ.500లు చెల్లిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే సన్న రకం వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామంటూ మాట మార్చడం సరికాదని పేర్కొన్నారు. సన్న ,దొడ్డు రకాల అంటూ తేడాలు లేకుండా వరి పండించిన రైతులందరికీ మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ చెల్లించాల్సిందేనని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకాలు వేయాలని, అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి-ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఎలాంటి పర్మిషన్ లేకుండా జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థల పేరుతో అడ్మిషన్లు చేస్తున్న విద్యా సంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం డీఈఓ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆ సంఘ: జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు లు మాట్లాడుతూ... జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థల పేరుతో జిల్లా వ్యాప్తంగా అడ్మిషన్ల కోసం బస్సులను తిప్పుతూ అడ్మిషన్లు తీసుకుంటున్న విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పర్మిషన్ లేకుండా నడిపిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలు, ఈ విద్యాసంస్థలు అమాయక తల్లిదండ్రులను మోసం చేసి లక్షలాది ఫీజులు వేసుకొని మోసం చేయాలని చూస్తున్న, విద్యాసంస్థలకు అనుమతి ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పర్మిషన్ లేకుండా శ్రీ విద్యాసంస్థలు అడ్మిషన్ల కోసం గ్రామాలకు బస్సులను తిప్పుతున్నారని పేర్కొన్నారు. దీనిపై డీఈ ఓ స్పందిస్తూ విచారణ జరిపి, చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వేముల నాగరాజు ఈర్ల రాహుల్ భవాని శంకర్ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై సమీక్ష

- కలెక్టరు హనుమంతు కే.జెండిగే

నవతెలంగాణ-భువనగిరి



పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండిగే అధికారులతో శనివారం సమీక్షించారు. కౌంటింగ్ కేంద్రంలో ఫర్నీచర్ ఏర్పాట్లు, పత్రాల సీలింగ్, వివిధ దశలలో కావలసిన సిబ్బంది నియామకం, ఉత్తర్వులు, స్కానింగ్ పనులు, లేబర్, సూపర్వైజర్ల ఏర్పాట్లపై, కేంద్రాలలో కావలసిన వసతులు ఇంటర్నెట్, పవర్ సప్లయ్, త్రాగునీరు, టాయ్లెట్స్, టెంట్లు, బ్రేక్ఫాస్ట్, లంచ్, స్నాక్స్, తదితర ఏర్పాట్లు, కౌంటింగ్ స్టాఫ్ ర్యాండమైజేషన్, శిక్షణ, తదితర కార్యక్రమాల పట్ల తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి బెన్షాలోమ్, రెవిన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్రెడ్డి, భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామాంజనేయులు రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రామ్మూర్తి, డి.టి. సురేష్, ఆర్.ఐ. శ్రీకాంత్ పాల్గొన్నారు.

భువనగిరిలో వర్షం

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరిలో శనివారం సాయంత్రం ఆకస్మికంగా వర్షం కురిసింది దీంతో రోడ్లన్నీ జలమ యమ య్యాయి. ఐకేపీ కేంద్రాల వద్ద రెండవ సారి ధాన్యం తడవ డంతో రైతుల అబోది బోమంటున్నారు. గత వారం కుంభ వృష్టి కారణంగా భువనగిరి కోర్టులోకి, న్యాయమూర్తుల నివాస గృహ సముదాయం నీరు చేరి బురదతో ఇబ్బందికి గురికావడంతో శనివారం మున్సిపల్ కమిషనర్ రామంజుల రెడ్డి , డీఈకొండల్ రావులతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సమావేశమై తదుపరి కోర్టులోకి నీరు చేరిన పరిస్థితి, కాలువల పనితీరును పరిశీలించారు. కోర్టు ముందర , చుట్టూత కాలువలలో చెత్త పేర్కొని సరిగ్గా నీరు వెళ్లక కోర్టు భవనములలోకి మురుగు నీరు వస్తుందని గుర్తించారు.ఈ మురుగు నీరు బయటకు వెళ్ళటానికి పైపుల నిర్మాణం, కాలువల శుద్ధికి తక్షణ చర్యలు తీసుకుంటామని న్యాయమూర్తికి కమిషనర్ హామీ ఇచ్చారు. వీరితోపాటు ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి. మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి నాగేశ్వర్ రావు, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి. హరినాథ్, కార్యదర్శి కె. కృష్ణ ఇతర న్యాయవాదులు ఉన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవింద మాంబ కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని చందుపట్ల గ్రామంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శనివారం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కల్యాణం మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తంగేళ్లపల్లి గిరిధరాచారి,చిలుబోజు విజయ్ కుమార్ చారి, మూటకోడూరు రాజు చారి, మహంకాళి సురేష్ చారి, తంగళ్ళపల్లి బ్రహ్మచారి, తంగళ్ళపల్లి నందు చారి,రాళ్ల బండి నరసింహాచారి, తంగళ్ళపల్లి వెంకటాచారి, చిలుబోజు చారి,వెల్దుర్తి వంశీ చారి,రాళ్ల బండి సాయి చారి, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ తహసీల్దార్ భిక్షమయ్యకు నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రిటైర్డ్ తహసీల్దార్ భిక్షమయ్య దశదినకర్మ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.



దోపిడీ నుండి విముక్తి చేసేది ఒక్క కమ్యూనిస్టులతోనే సాధ్యం

నవతెలంగాణ-ఆలేరుటౌను



ప్రస్తుత దోపిడీ వ్యవస్థను మార్చేది, ప్రజలను దోపిడీ, పీడనల నుండి విముక్తి చేసేది ఒక్క కమ్యూనిస్టుల నాయకత్వంలో మాత్రమే సాధ్యం అవుతుందని, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆపార్టీ కార్యాలయంలో టంగుటూరు గ్రామ మాజీ సర్పంచ్, ఇక్కిరి ధర్మన్న, రాష్ట్ర నాయకులు కామ్రేడ్ జన్ను సార్(జలగం జనార్ధన్)ల వర్ధంతి సభ లను పురస్కరించుకొని చిత్రపటాల కుల మాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ సాదుల శ్రీకాంత్ అధ్యక్షత న నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీ జే పీ మోడీ ప్రభుత్వం, గడిచిన పది సంవత్సరాల కాలంలో ప్రజలను అనేక ఆర్థిక,మానసిక ఇబ్బందులతో అస్తవ్యస్తమైన జీవితాలను గడిపేలా చేసిందని పేర్కొన్నారు. అధిక ధరలను, జీ ఎస్టీ పేరుతో పరోక్షంగా లక్షల, కోట్ల రూపాయల పన్నులను విధించిందని,మరో ప్రక్క దేశ జనాభాలో పిడికెడు మందిగా ఉన్న, బడా కార్పోరేట్ సంస్థలు, ప్రజల కష్టార్జితాన్ని జలగలా జుర్రుకునే విధంగా,సర్వం దేశ సంపదను దోచుకునే విధంగా మోడీ పాలన కొనసాగిందన్నారు. ఈ కార్యక్రమంలో, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు చిర బోయిన రాజయ్య, పీ ఓ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సీత,బర్మ బాబు, పద్మ సుదర్శన్, పి. రాఘవ రెడ్డి, సుంకె సుగుణమ్మ, కర్రె పాండరి,వగ్గు మల్లయ్య కుర్రి సత్యనారాయణ, కెర్రె స్వామి, ఏనుగుల ఉదయ్, చిర బోయిన కొమురయ్య,ఇంజ శ్రీనివాస్, కుర్రి మార్కండయ్య, ఊరడి రామ చంద్రు, సంచు రాములు,ఇప్ప బిక్ష పతి, పి.అరుణ్ పాల్గొన్నారు..

రైతులను పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండ లంలోని అన్ని సీసీఐ కేంద్రాలలో వడ్లు పోసి రెండు నెలల కావస్తున్నా ఇంత వరకు లారీలు రాక కల్లాలలో ధాన్యం రెండు సార్లు అకాల వర్షాలతో తడిసి రైతులు నష్టపోయినా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడంలేదని సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రాజపేటలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వంకేవలం ఒక గొనెసంచి మాత్రమే సప్లయ్ చేస్తున్నారు. కంటా 2కిలోలు అధికంగా పెట్టి రైతులను మోసము చేస్తున్నారు. పారుపల్లి, నర్సాపూర్ రాజాపేట బేగంపేట రేణిగుంట చల్లూరు, తదితర సీసీఐ కేంద్రాల వద్ద వుండే వారిదే ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతుల నుంచిదాన్యంవెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండల కేంద్రంలో శనివారం ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి మాత అమ్మవారి జయంతి ఉత్సవాలను సాంప్రదాయ బద్ధంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా చేపట్టారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అమ్మవారి చిత్రపటం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహికంగా కుంకుమార్చన , నామార్చనలు దీపారాధన, మంగళహారతి ప్రత్యేక భక్తి పాటలు నిర్వహించారు. మహిళలు వెంట తెచ్చిన ప్రసాదాలను నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించగా స్థానిక ఆర్యవైశ్య మహిళలు పూజల్లో పాల్గొన్నారు. తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ప్రజలందరూ సుఖ సంతోషాలతో , ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా మొక్కుకున్నారు.

మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో శనివారం కీర్తిశేషులు కుక్కుటపు కైలాసం జ్ఞాపకార్థం భార్య బాలమణి కుటుంబ సభ్యులు స్థానిక హైదరాబాద్ చౌరస్తా నందు చలివేంద్రంలో చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. సౌహృదయ అనాథాశ్రమంలో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జీడిగం లక్ష్మయ్య, సుగ్గుల చంద్రశేఖర్, పద్మాల ప్రభాకర్,మిత్తింటి భాస్కర్, జిల్లా విద్యాసాగర్, సుధీర్, ఉపేందర్, బాలేష్ పాల్గొన్నారు.

దేవరకొండ కోఆర్డినేటర్‌గా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నగేష్

నవతెలంగాణ-ఆలేరుటౌను

నల్లగొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా దేవరకొండ నియోజకవర్గం కోఆర్డినేటర్ గా ఆలేరు మాజీ ఎమ్మెల్యే యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ శనివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,బట్టి భట్టి విక్రమార్కకి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డికి, మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి ,పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవికి, ముఖ్యమంత్రి పర్సనల్ సెక్రెటరీ బోరెడ్డి అయోధ్య రెడ్డికి మొత్తం పిసిసి కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

108లో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలో 108 అంబులెన్సులో అత్యవసర సేవలందించడానికి ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్) పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు 108 జిల్లా మేనేజర్ శివరాం ప్రోగ్రాం మేనేజరు నసీరుద్దీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) ఉద్యో గానికి సైన్స్ గ్రూపులో డిగ్రీ (డిప్లొమా ఇన్ ఈఎంటీ, బీఎస్సీ(బైపిసి), పదవ తరగతి పూర్తి చేసి ఏఎన్ఎం, జిఎన్ఎం చేసినవారు, పదవ తరగతి పూర్తి చేసి ఎంఎల్‌టి, డిఎంఎల్‌టి ల్యాబ్ టెక్నీషియన్ చేసి ఉండి 30 ఏండ్ల లోపు ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి ట్రైనింగ్ (శిక్ష ణ కాలం) 45 రోజులు ఉంటుందని, అనంతరం హైదరాబాద్‌లో మూడు నెలలు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. 108 అంబులెన్స్ లో డ్రైవర్‌గా పనిచేయుటకు పదవ తరగతి పాసై ఉండి డ్రైవింగ్ లైసెన్స్ బ్యాడ్జ్ నెంబర్ వచ్చి ఉండాలని యాదాద్రి జిల్లాలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు.. ఈనెల 20వ తేదీన సోమవారం ఉదయం 10 గంటలకు భువనగిరి జిల్లా ఆస్పత్రి 108 కార్యాలయంలో అర్హులైన అభ్యర్థి తమ ఒరిజినల్ సర్టిఫికెట్లో జిరాక్స్ సేటులతో హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు 9154865040 ,9985457070 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- డాక్టర్ అజయ్‌కుమార్

నవతెలంగాణ-చౌటుప్పల్



వర్షాకాలం సమీపిస్తున్నందున వైద్యులు జాగ్రత్తగా ఉండి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్తు కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ తెలిపారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లాలో పనిచేస్తున్న వైద్యశాలల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వార్డుల్లోకి వెళ్లి సేవలు ఎలా అందిస్తున్నారని రోగులను అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ విభాగంలోని రోగులను కూడా వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాలను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న వైద్యశాలను పరిశీలించారు. రోగులకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలివేలు, డాక్టర్ వీరన్న, డాక్టర్ రాజగోపాల్, డాక్టర్ దేవేందర్, డాక్టర్ గోపాల్ ఉన్నారు.

విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను



విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చూడాలని, రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య విద్యుత్ అధికారులను కోరారు. ఆలేరు మండల కేంద్రంలో శనివారం విద్యుత్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. రికార్డులను పరిశీలించారు. రైతులకు, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించ డంలో ప్రభుత్వం వెనకాడదన్నారు. శాఖ కావాల్సిన నిధుల గురించి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం వచ్చేలా చూస్తామన్నారు. చెట్లు కొట్టినప్పుడు ఇతర సమస్యలు తలెత్తినప్పుడు ఎల్ సి తీసుకొని, పనీ ముగిసిన తర్వాత వెంటనే సరఫరా యధా విధంగా అందేలా చూస్తున్నామని ఏఈ వెంకటేష్, లైన్మెన్లు యాదగిరి,రమేష్ ఎమ్మెల్యే ఐలయ్యకు వివరించారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే ఐలయ్య విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటు హర్షణీయం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

విద్యా సంవత్సర ప్రారంభంలో జిల్లాలో నూతనంగా ఏర్పాటైన 21 గ్రామపంచాయతీలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ధర్మ టీచర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ఎర్ర సుధాకర్ స్వాగతిస్తున్నామని తెలిపారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారము ప్రతి ఆవాస ప్రాంతానికి ఒక కిలోమీటర్ పరిధిలో ఒక ప్రాథమిక పాఠశాల 1-5 తరగతులు ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం అమలు చేయడం హర్షించదగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు తీపి కబురు తెలియజేసిందన్నారు. పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించి సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం కోసం మరింత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్లు చింత యాదగిరి, దప్పు బిక్షమయ్య జీ. లింగస్వామి, ఎం.లింగస్వామి, మహేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | మే19. 2024 | www.navatelangana.com

బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి



నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వేములపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచిన తర్వాతే సర్పంచి,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.లేదంటే బీసీ లు చూస్తూ ఉపేక్షించేది లేదని,బీసీల మంతా కలిసి ఉధృతమైన పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన శీనివాస్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఎన్.హెచ్.65 పై జరుగుతున్న ప్రమాదాలు రోడ్డు విస్తరణలపై సమీక్ష నిర్వహించిన రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని సీపీఐ(ఎం) నాయకులు నారబోయిన శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రోడ్డుప్రమాదాలను అరికట్టాలని పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు నాయకత్వంలో సంతకాల సేకరణ సేకరించి ప్రభుత్వానికి అందజేసినట్టు తెలిపారు. చిట్యాల పట్టణంలోని బస్టాండ్ దగ్గర, కనకదుర్గమ్మ అమ్మవారి సెంటర్‌లో, రైల్వే స్టేషన్ రోడ్ అనేక ప్రమాదాలు ప్రాణాలు కోల్పోయారు.వీటిని బ్లాక్ స్పాట్ ప్రదేశంగా గుర్తించి వెంటనే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. 17 బ్లాక్ స్పాట్ గుర్తించిన ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా తక్షణమే సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్స్, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ కంట్రోల్ చేయడం కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలని కాపాడాలని కోరారు.

దోపిడీకి నిలయాలుగా మారుతున్న ఐకేపీ కేంద్రాలు

- దోపిడీకి నిలయాలుగా ఐకేపీ కేంద్రాలు
- రైతు నెత్తిన శఠగోపం పెడుతున్న నిర్వాహకులు

నవతెలంగాణ-తిరుమలగిరి

దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించడు అన్న చందంగా తయారైంది తిరుమలగిరి మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఐకేపీ కేంద్రాల పరిస్థితి.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు జిల్లా మంత్రులు తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే సామేలు వీరంతా కలిసి ఐకేపీ కేంద్రాలతో పాటు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఆదేశించినా అట్టి నిబంధన తిరుమలగిరి మండలంలో అమలు కావడం లేదని రైతులు పేర్కొంటున్నారు.అరు గాలం కష్టించి పండించిన పంటలను మండల పరిధిలోని ఐకేపీతో పాటు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే అక్కడ దోపిడీ మాత్రం జోరుగా సాగుతుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అమలవుతున్న నేటి వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని తెలిపారు. కాగా ఐకెపి కేంద్రాల నిర్వాహకులు రైతుల అమాయకత్వాన్ని, నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకుని రైతుల నుండి ధాన్యము కాంట వేయడానికి కొంత మొత్తం తో పాటు రైతు దగ్గర నుండి ఒక డబ్బా వరి ధాన్యంతో పాటు హమాలీ లారీతో పాటు పలు పేర్లతో సుమారు ఒక్కో రైతు నుండి క్వింటాకు రూ.70



వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.వారం రోజులుగా వరుణుడు కరుణించడంతోపాటు విపరీతంగా వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు పడుతుండడంతో తమ ధాన్యం తడిసి గిట్టుబాటు వస్తుందో రాదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.వారి ఆందోళన ఆసరాగా చేసుకున్న నిర్వాహకులు ఇష్టానుసారంగా ప్రతి రైతు దగ్గర నుండి విపరీతంగా డబ్బులు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపినా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణ వినిపిస్తున్నాయి.వారికి వీరికి కొంత మేరకు వాటా ఉన్నట్లు తెలుస్తోంది.గతంలో అధికారులకు తెలిపిన ఎన్నికల బిజీలో ఉండి వారు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ ఐకేపీ, పీఏసీఎస్ నిర్వాహకులతో పాటు లారీ ధాన్యం రవాణా కోసం కేటాయించిన కాంట్రాక్టర్లు రైతుల నుండి ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు రైతులు పేర్కొంటున్నారు.ఒకవేళ ఎవరైనా రైతులు డబ్బులివ్వని పక్షంలో వారి ధాన్యాన్ని రవాణా చేయకుండా రోజుల తరబడి కల్లాలోనే ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే వందలాది క్వింటాల ధాన్యం తూకం వేయడంతో వీరు వేలాది రూపాయల పర్సంటేజీ తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఐకేపీకేంద్రాలకు ఆ గ్రామంలో ఉన్న మహిళా సంఘాలు ప్రజాపతినిధులు పోటీపడి టెండర్లు వేస్తున్నారని తెలుస్తుంది.దీనికి అధికారులకు వారు కోరినంత వాటాలతో మిల్లర్లు అధికారులు నిర్వాహకులు కుమ్మక్కై రైతన్నలను మోసం చేస్తున్నారు.మిల్లర్ల నిర్వాహకులు, అధికారులు కుమ్మక్కై తరుగుపేరుతో ధాన్యాన్ని కొల్లగొడుతున్నారని రైతులు వాపోయారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పలువురురైతులు కోరుతున్నారు.

టైలరింగ్ కార్మికులకు ఇండ్లు , స్థలాలు ఇవ్వాలి

- వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

నవతెలంగాణ-నల్లగొండటౌన్



నల్గొండ పట్టణంలో టైలరింగ్ కార్మికులకు కూలిరేట్లు పెంచాలని, ప్రభుత్వం 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని అనేక పోరాటాలు నిర్వహించిన కార్మిక నాయకుడు శ్రీరామదాసు వెంకటేశ్వర్లు అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టైలరింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య అన్నారు. శనివారం నల్గొండ పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ పట్టణ అధ్యక్షులు శ్రీరామదాసు వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ 25 సంవత్సరాల పాటు నల్గొండ పట్టణంలో టైలరింగ్ కార్మికుల కూలి రేట్ల పెంపు కోసం ఇతర సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించినారని కొనియాడారు. రెడ్ మేడ్ దుస్తువులు మార్కెట్లోకి వచ్చిన తర్వాత టైలరింగ్ కార్మికులకు పనులు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. శ్రీరామదాసు వెంకటేశ్వర్లు పోరాట స్ఫూర్తితో ప్రభుత్వ హాస్టల్, హాస్పిటల్స్ లకి అవసరమైన దుస్తుల తయారీ మధ్య దళారీలకు ఇవ్వకుండా నేరుగా టైలరింగ్ కార్మికులకు ఇవ్వాలని, ప్రభుత్వం 120 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, లక్ష రూపాయలు ఎలాంటి గ్యారెంటీ లేకుండా బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలని, టైలర్ షాపులకు ఉచిత విద్యుత్ సరఫరా కోసం టైలరింగ్ కార్మికులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ , పోలే సత్యనారాయణ, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు రాపర్తి లక్ష్మీనారాయణ ,తాడూరు సంతోష్ కుమార్, మరియు వారి కుమారులు శ్రీరామదాసు వేణు, శ్రీరామదాసు గోపి యూనియన్ సభ్యులు శంకర్, మనోహర్, సాగర్, యాదగిరి, రాము, చారి,తదితరులు పాల్గొన్నారు.

రెండేండ్లకోసారి జాతర... వందల ఏండ్లచరిత్ర

- నేటి నుండి నెల్లిబండ గట్టు జాతర ప్రారంభం
- కేటాయించని ప్రభుత్వ నిధులు... విరాళాలతోనే జాతర నిర్వహణ

నవతెలంగాణ-నకిరేకల్



రెండేండ్లకోసారి జరిగే నెల్లిబండ గట్టు జాతరకు వందల ఏండ్ల చరిత్ర ఉంది. జిల్లాలో దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర తర్వాత చిన్న గట్టు జాతరగా పేరొందిన నెల్లిబండ జాతర ఈనెల 19 నుండి 21 వరకు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనుంది. ఆ మేరకు గుట్టపై వసతులను ఏర్పాటు చేయడంలో దేవాలయ కమిటీ నిమగ్నమై ఉంది. మండలంలోని నెల్లిబండ గ్రామంలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రాతిగుట్టపై లింగమంతుల స్వామి, చౌడమ్మ కొలువై ఉన్నారు. గుట్టపై స్వామివారు స్వయంభువుడుగా వెలిశారని, వందల ఏండ్ల నుండి ఇక్కడ జాతర జరుగుతున్నట్లు పూర్వికులు చెబుతున్నారు.

జాతర ప్రత్యేకత

నెల్లిబండ గుట్టపై లింగమంతుల స్వామి శిలల మధ్యలో స్వయంభుగా వెలిశారని భక్తుల నమ్మకం. దురాజ్ పల్లి జాతర జరగని ఏడాది ఇక్కడ జాతర నిర్వహించడం ప్రత్యేకత. పూర్వకాలంలో దురాజ్ పల్లి కంటే ఇక్కడే పెద్ద జాతర జరిగేదని ఓ ఏడాది జాతరలో భక్తుల తొక్కిసలాటతో 20 మంది మృత్యువాత పడటం వల్ల అప్పటి నిజాం ప్రభుత్వం ఈ జాతరపై నిషేధం విధించిందని గ్రామస్తులు తెలిపారు. మూడు దశాబ్దాల పాటు జాతర జరగలేదని ఆ తర్వాత క్రమంగా మళ్ళీ మొదలైందని పేర్కొంటున్నారు. ప్రతి రెండేండ్లకోసారి జరిగే ఈ జాతరకు జిల్లా నలుమూల నుండి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.

అటకెక్కిన ప్రతిపాదనలు.. సమస్యలు కోకొల్లలు

నెల్లిబండ గుట్టపైకి భక్తులు చేరుకునేందుకు కనీసం మెట్లు, రహదారి సౌకర్యం లేదు. జాతర సందర్భంగా రాళ్ళు, రప్పలపై నుంచే గుట్ట పైకి చేరుకొని మొక్కులు చెల్లించుకుంటారు. గుట్టపై శాశ్వత తాగునీటి సదుపాయం లేదు. జాతర నిర్వహణకు దేవదాయ శాఖ ఏనాడు నిధులు విడుదల చేయలేదు. భక్తుల విరాళాలతోనే కమిటీ ఆధ్వర్యంలో జాతర నిర్వహిస్తున్నారు. నెల్లిబండ గట్టు అభివృద్ధి సర్వేలకే పరిమితమైంది. గుట్టపై ఉన్న ఆలయాల విస్తరణ కోసం 2017లో దేవాదాయ శాఖ సర్వే నిర్వహించింది. విస్తరణకు రూ. 2కోట్లు అంచనాతో నాడు ప్రతిపాదనలు రూపొందించారు. గుట్టపైకి రహదారి నిర్మించాలంటే రూ. 70 లక్షలు వ్యయం అవుతుందని అంచనా వేసింది. పంపించిన ప్రతిపాదనలు అటకెక్కడంతో కనీసం రోడ్డు సౌకర్యం కూడా సమకూర లేదు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు సమకూరుస్తున్నాం : యానాల యాదగిరి రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్, నెల్లిబండ



నెల్లిబండ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తున్నాం. గతంలో జాతర సందర్భంగా జరిగిన పొరపాట్లు ఈసారి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం. షామియానాలతో నీడ వసతి, విద్యుత్ దీపాలు, తాగునీటి సదుపాయం గుట్టపై కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం. 19న ఆదివారం రాత్రి బేరి చప్పులతో ఊరేగింపుగా దేవరను గుట్టపైకి చేర్చడం, 20 న ఉదయం కుంకుమార్చన, కంకణ ధారణ, బోనాలు, సాయంత్రం ఆకు మంచమ్మ బోనం, 21వ తేదీన సాయంత్రం పసుపు, కుంకుమలతో చంద్రపటం పూజలు జరుగుతాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలి.



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

వెలిమినేడు సింగిల్ విండో డైరెక్టర్, చిన్నకాపర్తి మాజీ సర్పంచ్ బోయపల్లి స్వామి గౌడ్ అనారోగ్యం తో బాధ పడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. డైరెక్టర్ గంగాపురం భాస్కర్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న చైర్మన్ తోటి పాలకవర్గ ఏనుగు రఘుమారెడ్డి అధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు స్వామి పరామర్శించి,మెరుగైన చికిత్స ను అందించాలని వైద్యులను కోరారు.వైద్య ఖర్చులకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ధైర్యంగా ఉండమని బరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, డైరెక్టర్ లు గడ్డం సత్తిరెడ్డి,టేకుల కవితాఅంజిరెడ్డి,పిశాటి బీష్మారెడ్డి,మామిడి శ్రీరాములు, ఏదుళ్ల అజిత్ రెడ్డి,మురాల గోపయ్య, సీఇఓ బొంతల రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



మిల్లును పరిశీలించి మీడియాతో మాట్లాడుతున్న బీర్ల ఐలయ్య

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరు

రైతు పండించిన వరి ధాన్యాన్ని చివరి. కిలో వరకు ప్రభుత్వం సేకరిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం ఆలేరులోని మల్లికార్జున రైస్ మిల్లును సందర్శించారు. యజమానిని ఇప్పటివరకు కొనుగోలు చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరో 70 టన్నుల వరకు కొనుగోలు చేయాల్సిందిగా మిల్లు యజమాని ఇల్లెందుల మల్లేష్‌ను కోరారు. ప్రైవేటు దళారుల నుండి రైతులను కాపాడేందుకు 20 రోజుల ముందుగానే ధాన్యం సేకరణ కోసం ప్రభుత్వం సిద్ధమైందని రైతుల వద్ద 15శాతం వడ్లు సేకరించగానే ఎన్నికల కోడ్ వచ్చి ధాన్యం కొనుగోలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిలిపివేయాల్సి వచ్చిందన్నారు.

రైతులు అధైర్య పడొద్దు

. వారం నుండి పది రోజులు లోపట రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మిల్లర్ ధాన్యం కొనుగోలు చేయడానికి వెనుకడడానికి కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వం అహంకారపూరిత వైఖరి కారణమన్నారు గత యాసంగి సీజన్లో కేంద్ర ప్రభుత్వానికి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ధాన్యం కొనుగోలు విషయంలో ఏర్పడ్డవిషయంలో ప్రతిస్తంభన వల్ల అప్పుడు ఎఫ్‌సిఐ మిల్లల నుండి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఆ ధాన్యమంతా గోడౌన్లలో నేటికీ మిగిలిపోయి ఉందన్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా శనివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో కలెక్టర్లకు ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయని రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 250 లారీలతో ధాన్యం సేకరణ చేసిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 500 లారీలతో మిల్లర్ యజమానులను అధికారులతో సమన్వయపరిచి గత సంవత్సరం కంటే 20 రోజుల ముందుగానే ధాన్యం సేకరణ మొదలు పెట్టిందని దళారులతో తక్కువ ధరలకు వడ్ల ను అమ్ముకోకుండా నీరో దించగలిగామన్నారు.అకాల వర్షాలతో రైతుల పొలాలలో ,మార్కెట్ యార్డ్ లో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిందని కలెక్టర్ల ద్వారా సమీక్ష జరుపుతుందన్నారు.

వరి వేస్తే ఉరి అన్న కేసిఆర్ ను రైతులు గుర్తుతెచ్చుకోండి!

గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఉరి వేస్తే ఉరేసుకోవాల్సిందేనని ఓరి వేయడం ఆపేయండి అని తాను మాత్రం ఫామ్ హౌస్ లో వరి పంట వేశారు. కేసీఆర్ మాటలకు చేతలకు పొంతన ఉండదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తలేదని విమర్శించడం గురువింద నలుపెరుగదన్న సామెత గుర్తుకు తెస్తుందన్నారు.

రైతులకు ఉచితంగా విత్తనాలు

రాష్ట్ర వ్యాప్తంగా రైతులను ఆదుకునేందుకు ఉచితంగా సోయా వేరుశెనగ నువ్వులు ఉచితంగా పంపిణీ చేయడానికి అధికారులు దర్యకాలు చేస్తున్నట్లు త్వరలోనే విధివిధానాలు ఏ రైతుకు ఇవ్వాలో తెలుస్తుందన్నారు గత పది సంవత్సరాల్లో వ్యవసాయ శాఖ ద్వారా సిడి విత్తనాలు కానీ యంత్రాలు కానీ పైపులు కానీ రాని పరిస్థితి ఉందని కానీ కాంగ్రెస్ పాలం ప్రభుత్వం రాగానే తిరిగి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన విధంగానే ఉచితంగా సబ్సిడీ ధరలపై యంత్రాలు సరఫరా చేసే యోచనలో ఉందని తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ పరిశీలన

ఆలేరులోని వ్యవసాయమార్కెట్‌లో ప్రభుత్వ బీర్ల ఐలయ్య సందర్శించి రైతులతో ముచ్చటించారు తేమశాతం తూకంలో కట్ చేస్తున్నారా అని ధాన్యం కొనుగోలు చేయడానికి ఎన్ని రోజులు అవుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు వెంటనే మార్కెట్ అధికారులను పిలిచి రైతుల చెప్పిన సమస్యలు పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ప్రభుత్వ విప్ తో పాటు ఆలేరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీశైలం ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు శ్రీశైలం మాజీ ఉపసర్పంచ్ సందుల సురేష్ మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షులు ఎండి బాబా ఎస్ పార్టీ నాయకులు ముదిగొండ శ్రీకాంత్ ఆరె ప్రశాంత్ మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ ఆలేటి అనిల్ సంతోష్ లు పాల్గొన్నారు.



మార్కెట్‌యార్డులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీర్ల ఐలయ్య

ఐటీఐలో అడ్మిషన్లకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2024 -25 కు సంబంధించి ఐటీఐలలో అడ్మిషన్‌ల కోసం నోటిఫికేషన్ జారీచేసినట్లు నల్గొండ జిల్లా ఐటీఐల కన్వీనర్, ప్రిన్సిపాల్ ఎం. గోపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ (నాలుగు) ప్రైవేట్ (పది) ఐటిఐ లలో 2024-25, 26 సంవత్సరం (ఒకటి, రెండు సంవత్సరాల కోర్సులకు) అడ్మిషను కొరకు మొదటి విడత దరఖాస్తుల ను మే 16 నుండి జూన్ 10 వరకు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్ లను పదవ తరగతి మేమో , కుల ధృవీకరణ, బోనఫైడ్, స్టడీ కండక్ట్ (కనీసం 1 నుండి 7 తరగతుల వరకు) ఆన్లైన్‌లో ఫొటోతో సహా స్కాన్ చేసి అప్ లోడ్ చేయాలని పేర్కొన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణత లేదా ఫెయిల్ అయిన విద్యార్థులు iti.telangana.gov.in అనే వెబ్సైటు నందు, మొబైల్ నెంబర్ తో రిజిస్టర్ చేసుకొవాలని తెలిపారు. తెలంగాణ లోని ఏ ప్రభుత్వ ప్రైవేట్ ఐటీఐ లలో ఒకే ఒక్క రిజిస్ట్రేషన్ తో అప్లై చేసుకొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు దరఖాస్తులు



- అందుబాటులో 1560 సీట్లు
- ప్రిన్సిపాల్ డా. ఉపేందర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం ఆన్లైన్ దోస్త్ రిజిస్ట్రేషన్ జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసమై ఆన్లైన్ ద్వారా దోస్త్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కళాశాలలో మొత్తం 1560 సీట్లు అందుబాటులో ఉన్నాయని, బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ లో 240 సీట్లు, బీకాంలో 420 సీట్లు, బిబిఏ లో 60 సీట్లు, బీఎస్సీ లైఫ్ సైన్స్ లో 360 సీట్లు, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్ లో 420 సీట్లు, బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ లో 60 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సంవత్సరం కొత్తగా బీకాం ఫైనాన్స్ కోర్స్, బి ఏ (ఈ హెచ్ పి) స్పెషల్ కోర్స్ అందుబాటులో వచ్చాయని పేర్కొన్నారు. ఫస్ట్ ఫేస్ రిజిస్ట్రేషన్ కు దోస్త్ వెబ్సైట్ dost.cgg.gov.in ద్వారా మే 6 నుండి 29వ తేదీ లోగా నమోదు చేసుకొని, ఈనెల 20వ తారీకు నుండి 30వ తేది వరకు దోస్త్ ఆన్లైన్ ద్వారా వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవచ్చుఅని తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ నమోదు ప్రక్రియ, ఇతర వివరాలకు కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ వెంపటి శ్రీనివాసులు 9440838371, కళాశాల హెల్ప్ లైన్ సెంటర్ టెక్నికల్ కోఆర్డినేటర్ రావిరాల రాజశేఖర్ 9985824737లను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కలిసి వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు.

మండుతున్న కూరగాయల ధరలు

నవతెలంగాణ-మునగాల



రోజురోజుకు కూరగాయల ధరలు మండిపోతున్నాయి.ఏ కూరగాయ ముట్టుకున్నా ధరలు మాత్రం భగ్గుమంటున్నాయి.ధరలను చూసి లేని వారేకాదు అన్ని వర్గాల ప్రజలు హడలిపోతున్నారు.కొంతకాలంగా కిలో కూరగాయలు రూ.40నుంచి రూ.60వరకు మార్కెట్‌లో లభించేవి.అలాంటి కూరగాయలను 80రూపాయల వరకు ధరలు పెంచారు.మరీ రిటైల్ వ్యాపారులు మాత్రం ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారు. గతంలో రూ. 10నుంచి రూ.20కు దొరికిన దోసకాయలు నేడు ఏకంగా రూ. 80 విక్రయిస్తున్నారు. అన్ని రకాల కూరగాయలను కూడా ఒకే రమైన ధరలకు విక్రయించడం ఏమిటని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.పచ్చి మిర్చి,గోకరకాయ, దొండకాయ, వంకాయ, బెండకాయ, టమాట, ఆలుగడ్డ, కాకరకాయ. ,చిక్కుడు, ఇంకా ఆకుకూరలు అందుబాటులో లేకుండాపోయాయి. వాస్తవంగా పెరిగిన ధరలు రైతులకు అందడం లేదు.మార్కెట్‌లో హోల్‌సేల్ వ్యాపారులు రైతులను అయిన కాడికి దోచుకుంటున్నారు. నామ మాత్రంగానే ధరలను చెల్లించి తమ నెత్తిన చేతులు పెడుతున్నారని రైతులు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. సగం ధరలు కూడా రాక పోవడంతో కూరగాయల సాగు గిట్టుబాటు కావడం లేదని రైతులు వాపోతున్నారు.హోల్‌సేల్ వ్యాపారుల నుంచి గ్రామాల్లో వున్న రిటైల్ వ్యాపారులు కూరగాయలను కొనుగోలు చేసి ఇక అందిన కాడికి సొమ్ము చేసుకుంటున్నారు. వారు చెప్పిన రేట్లే కాని బేరాలాడే పనిలేదు.పావు కిలో కూరగాయలు తెస్తే భార్య భర్తలకు ఒక పూటకు కూడా సరిపోని పరిస్థితి వుంది. వంద రూపాయలు తీసుకు పోయినా కూర కష్టాలు తీరడం లేదని పలువురు తెలుపుతున్నారు.చిన్న కుటుంబానికే తక్కువలో తక్కువగా నెలకు రెండు నుంచి మూడువేల వరకు ఖర్చులు అవుతున్నాయని వాపోతున్నారు.బియ్యం రేట్లకు మించి కూరగాయల ధరలు పెరిగి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి.కిలో బియ్యం మార్కెట్‌లో ఇంచు మించుగా రూ.60 ధరలు పలుకుతుంటే కూరగాయలు మాత్రం రూ.80 వరకు ధరలు పెరిగాయి. పెరిగిన కూరగాయల ధరలతో మహిళలు దిగులు చెందుతున్నారు. మరీ రెక్కాడితే డొక్కాడని పేదల పరిస్థితి దయనీయంగా మారింది.చల్ల కూడు తిందామంటే పాల ధరలు కూడా అందుబాటులో లేవు. వెన్న రానిపాలు రూ.60 కాగా ప్యాడ్ వచ్చే పాలు రూ.80వరకు ధరలు పెరిగాయి. అటు కూర లేక ఇటు మజ్జిగ లేక ప్రజలు తంటాలు పడుతున్నారు.ఎదో ఒక రకంగా అనేక మంది చింతపులుసుతోనే కూరల కష్టాలు తీర్చుకుంటున్నారు.అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరగంతో సామాన్యులకు బతుకు భారంగా మారింది. ధరల మీద నియంత్రణ లేని కారణంగా ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు.ధరలు తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

విద్యుద్ఘాతంతో ఐదు గేదెలు మృత్యువాత

నవతెలంగాణ- కేతపల్లి



విద్యుద్ఘాతంతో ఐదు గేదెలు మృత్యువాతపడిన సంఘటన కేతేపల్లి మండలంలో ని కొత్తపేట గ్రామంలో చోటుచేసుకుంది. కొత్తపేట గ్రామ శివారులో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి 11 కెవి విద్యుత్ వైర్లు తెగిపడినాయి. శుక్రవారం ఉదయం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు దాసరి సునీత అంజయ్య లకు చెందిన ఐదు గేదెలు గ్రామ శివారులోని వాగులో మేయడానికి వెళ్ళినాయి. అక్కడ తెగిపడిన విద్యుత్ వైర్లు గేదెలకు చుట్టుకుని అక్కడికక్కడే మృతిచెందాయి. గేదలు సాయంత్రం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా అక్కడ నిర్జీవంగా గేదెలు పడిఉండంతో బోరుణ విలపించారు. రెండున్నర లక్షల విలువగల ఐదు గేదెలు ఒకేసారిగా మృతి చెందడంతో రైతు అంజయ్య తీవ్ర ఆవేదనకు గురయ్యారు. విద్యుత్ ఘాతంతో గేదెలను కోల్పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | మే19. 2024 | www.navatelangana.com

ఘనంగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణకమిటీ ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్, కౌన్సిలర్ కామిశెట్టి శైలజ, ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్-శ్రీదేవి, మంచికంటి భాస్కర్, నాంపల్లి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, గుడిపాటి రవి, నాంపల్లి రమేశ్, కటికం ప్రశాంత్, మహిళలు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

నవతెలంగాణ-చండూర్

రుతుపవనాలు సమీపిస్తున్న నేపథ్యంలో సాగుకు రైతన్నలు సిద్ధమవుతున్న తరుణంలో నకిలీ విత్తనాలపై దృష్టి సారించాలని బీజేపీ కిసాన్ మోర్చామండలాధ్యక్షులు కొండారెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నకిలీ విత్తనాలు కొని అనేక మంది రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా నకిలీ విత్తనాలు తయారు చేసే వారి సంఖ్య పెరుగుతుంది తప్ప తగ్గడం లేదని ప్రభుత్వం వీరి పైన దృష్టి సారించి రైతన్నలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన పేర్కొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజమే మన లక్ష్యం

- కార్యాలయాల్లో తప్పక అమలుకు చర్యలు
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ప్లాస్టిక్ రహిత సమాజమే మనముందున్న లక్ష్యమని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.శనివారం అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, బీఎస్.లతలతో కలిసి జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పక అమలు చేయాలని, పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని పశువులు, పక్షులు, వచ్చేతరం ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని సూచించారు. జిల్లా స్థాయి అమలులో ఆదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సీహెచ్.ప్రియాంక నోడల్ అధికారిగా అలాగే కలెక్టరేట్‌కు నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ బీఎస్.లత వ్యవహరిస్తారని తెలిపారు. ముందుగా కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని కార్యాలయాలు అమలు చేయాలని, రెండవ విడతలో ఆర్.డి.ఓ, ఎంపీడీఓ, తహసీల్దార్ల కార్యాలయాల్లో మూడవ విడతలో పాఠశాలలు, వసతిగృహాలు, హాస్పిటల్స్‌లలో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా వచ్చే మంగళవారం నుండి కలెక్టరేట్‌లో వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ సంచులు నిషేధమని,లేనిపక్షంలో సంబంధిత కార్యాలయానికి జరిమానా ఉంటుందన్నారు.అన్ని కార్యాలయాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.అంతకు ముందు ప్లాస్టిక్ వలన జరిగే హానిపై వివరించారు.ఈ కార్యక్రమంలో సీఈఓ అప్పారావు, డీఆర్డీఏ పీడీ మధుసూదన్‌రాజు, ఏఓ సుదర్శన్‌రెడ్డి, ఈడీఎం గఫార్, జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాగుతో సంఘటిత ఇంటి పంట

- కృత్రిమ రసాయనాల బారిన పడకుండా మిద్దే పంటలే ప్రత్యామ్నాయం
- కాస్తంత కష్టపడితే ఆరోగ్యం మన సొంతం
- ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయుడు విద్యాసాగర్ రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్


"డబ్బు సంపాదిస్తే చాలు ఆహారం కొనుక్కొని తింటే సరిపోతుంది" అని అందరూ అనుకుంటున్నారు. ప్రజల్లో ఈ ధోరణి పాతుకు పోయింది. ఈ కారణంగానే మార్కెట్ లో అమ్మే



కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల సాగులో రసాయనిక ఎరువులు, పురుగుమందులు ఎక్కువ మోతాదులో వాడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎవరికి అవసరమైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను అవకాశం ఉన్న వారంతా తమ ఇళ్లపైన, పెరటి లో సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసుకోవటమే ఆరోగ్యం సొంతమవుతుంది. ఇదే కోవలో నకిరేకల్ పట్టణానికి చెందిన కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి ఐదేళ్ల క్రితం ఇంటి భవనం నిర్మించుకున్నప్పుడే మిద్దే తోటలకు అవసరమైన వాటర్ ప్రూఫ్, సిమెంట్ తొట్లు నిర్మించుకొని కూరగాయలు, ఆకుకూరలు సహజ పద్ధతులలో సాగు చేస్తూ తాను నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నకిరేకల్ పట్టణంలోని స్వగృహంలో తమ ఇద్దరు పిల్లలతో పాటు నివాసం ఉంటున్న విద్యాసాగర్ రెడ్డి, కోకిల దంపతులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే. సేంద్రియ ఇంటిపంటల సాగుపై చాలా మక్కువ.

2 వేల చదరపు గజాల టెర్రస్ పై గత ఐదేళ్లుగా ఇంటి పంటలు పండించుకొని తింటున్నారు. కూరగాయలు కొనటం లేదు. పాలకూర, చుక్క కూర, బచ్చలి కూర, పొన్నగంటి, తోటకూర, పుదీనా, కొత్తిమిర, మెంతికూర, మునగ వంటి ఆకుకూరలు రకాలు ఏడాది పొడవునా సాగు చేస్తున్నారు. అల్లం, పసుపు, మిర్చి, బెండ, గోకర (గోరుచిక్కుడు), టమాట, సొర, దొండ, బీర, చిక్కుడు, పొట్ల, వంకాయలు వంటి వివిధ రకాల కూరగాయలు వంటివి ఇప్పుడు పండిస్తున్నారు. ప్రణాళికాబద్ధంగా దఫా దఫాలుగా దేశవాళీ విత్తన రకాలనే విత్తుకోవడం జరుగుతుంది. పోషకాల లోపం రాకుండా, చీడపీడల బెడద తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వంటింటి వ్యర్థాలతో కంపోస్టు తయారు చేసుకొని మొక్కలకు ఎరువుగా ఉపయోగిస్తున్నారు. పసుపు నీళ్ళు, వేపాకు రసం/కషాయం, మిగిలిపోయిన వంట నూనె, వెల్లుల్లి రసం, పుల్లటి మజ్జిగ, పచ్చిమిర్చి రసం వంటి ద్రావణాలను పిచికారీ చేస్తున్నాడు. సేంద్రియ పద్ధతుల్లో పండించుకునే ఇంటి పంటలకు చీడపీడలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలి.

సామాజిక సాగుతో సంఘటిత ఇంటి పంట



పట్టణంలో ఇంటిపంటల పెంపకం ప్రోత్సహించడం కోసం ప్రజలకు సలహాలను అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. రెండేళ్లుగా సంఘటితమై.. సాగు చేపట్టడం జరుగుతుంది. తమచుట్టు నివసించే కుటుంబాలను సంఘటితం చేసి తమ అవసరాలకు సరిపడా పూర్తి సేంద్రీయ విధానంలో ఆరోగ్యకరమైన కూరగాయల సాగు చేపట్టి ఆదర్శంగా నిలుస్తున్నారు. అంతా కలిసి రోజు రెండు గంటలు ఈ సామాజిక సాగుకు కేటాయిస్తున్నారు. వ్యాయామం...ఆరోగ్యం.. ఆహ్లాదంతో ముందుకు సాగుతున్నారు. నకిరేకల్ డాక్టర్స్ కాలనీకి చెందిన వారితో 'హ్యూమానిటీ-కమ్యూనిటీ' పేరుతో వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసుకున్నారు. తమ ఇళ్ల పక్కన ఉన్న మూడున్నర గుంటల ఖాళీ స్థలాన్ని ఎంపిక చేసుకున్నారు. దాని యజమాని కుటుంబాన్ని ఈ సాగులో భాగస్వామ్యం చేశారు, చదును చేసి కూర గాయలు, ఆకుకూరల సాగు కోసం బోదేలు ఏర్పాటు చేశారు. నీరు వృథాకాకుండా బిందు సేద్యం ద్వారా మొక్కలకు



నీరందిస్తున్నారు. పశువుల పెంటను మాగబెట్టి ఎరువుగా మార్చి వీటికి వాడుతున్నారు.

మిద్దె తోటలో దేశవాళి విత్తనాలు వాడాలి

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి

మిద్దె తోటల్లో దేశవాళీ విత్తనాలు వాడితేనే రుచి బాగుంటుంది. పిల్లలు, పెద్దలు మిద్దె తోటల పనుల్లో నిమగ్నం కావటం వల్ల టీవీ, ఫోన్ల వాడకం తగ్గుతుంది. వర్షపు నీటిని భూమిలోకి ఇంకెలా చేసి ఇంటి కింద వర్షం నీటి ట్యాంకులను నిర్మించడం మంచిది. ఈ నీటిని పంపింగ్ చేసి మొక్కలకు వాడడం వల్ల వాటి పెరుగుదల బాగుంది. ఇంట్లో ఏసీ పెట్టుకోకపోవడం విశేషం. ప్రతి నగరం, పట్టణంలో మిద్దె తోటల సాగుకు అవసరమైన సామగ్రి, పరికరాలు, సంప్రదాయ విత్తనాలను సబ్సిడీపై అందుబాటులోకి తెస్తే, అన్ని పట్టణాల్లో సబ్సిడీ ఇస్తే, మరింత మంది ఇంటి పంటలు సాగు చేసుకోగలుగుతారు.ఆరోగ్యకరమైన ఆహారం కోసం సహజ పద్ధతుల్లో పెరటి కోళ్లను కూడా పెంచుతున్నాం. రసాయనాలు వాడకుండా మన చేతులతో మనమే సొంతంగా పండించుకున్న కూరగాయలు తినడంలో ఉన్న ఆనందం వెలకట్టలేనిది.

న్యాయవాదులందరికీ గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ వర్తింపజేయాలి

- ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ డిమాండ్

నవతెలంగాణ-నల్లగొండ



మే నెలతో కాలపరిమితి తీరబోతున్న అడ్వకేట్స్ గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీని 2019 సంవత్సరం తరువాత వృత్తిలోకి వచ్చిన యువ న్యాయవాదులకు కూడా వర్తింప చేసి హెల్త్ కార్డులు జారీ చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏ.ఐ.ఎల్.యు ప్రతినిధి బృందం శనివారం న్యాయ శాఖ కార్యదర్శి ఆర్ తిరుపతిని రాష్ట్ర సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలుసుకుని వినతి పత్రం అందజేశారు. 2024-2025 సంవత్సరానికి కొత్త గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీకి న్యాయవాదుల జాబితాను సరిచేయాలని, చనిపోయిన న్యాయ వాదుల పేర్లు తొలగించాలని, ప్రస్తుత జాబితాలో లేని యువ న్యాయవాదుల పేర్లు చేర్చాలని కోరారు. తెలంగాణ బార్ కౌన్సిల్ నుండి మొత్తం సమాచారం తెప్పించుకుని, బార్ అసోసియేషన్లతో సమన్వయంతో జాబితా తయారు చేయాలని కోరారు. వయో పరిమితి విధించకుండా న్యాయవాదులందరికీ భీమా సౌకర్యం వర్తింపజేయాలని , తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ నుండి, న్యాయవాదులకు, వారి కుటుంబ సభ్యులకు, వైద్య ఖర్చుల నిమిత్తం జారీ చేస్తున్న గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీని రెండు లక్షల నుండి ఐదు లక్షల రూపాయలకు పెంచాలని కోరారు.వివిధ ప్రాంతాల న్యాయవాదులు తక్షణ నగదు రహిత చికిత్సను పొందేందుకు సహాయపడే నెట్వర్క్ ఆసుపత్రుల జాబితాలో అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్ ఉన్న మరికొన్ని ఆసుపత్రులను జోడించాలని కోరారు. న్యాయవాదుల తల్లిదండ్రులకు కూడా భీమా కవరేజీని విస్తరింప చేయాలని కోరారు. ప్రసూతి ఖర్చులు కూడా పాలసిలో చేర్చాలని వినతి పత్రంలో కోరారు. ప్రతినిధి బృందంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏ.ఐ.ఎల్.యు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు జి.విద్యాసాగర్, అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, కోశాధికారి ఇ. వేణుగోపాల్, ఉపాధ్యక్షురాలు చందాల శైలజ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏడునూతల శ్రీనివాసరావు, మీసాల వెంకటేశ్వర్లు, రమేష్ కుమార్ మక్కడ్, పి. కిషన్ రావు, ఎం. శంకరయ్య, వై.మంజులత ఉన్నారు.

ఇంటర్ ప్రథమ, ద్వితీయ వొకేషనల్‌లో 'ఉషశ్రీ'రాష్ట్రస్థాయిలో ప్రభంజనం

నవతెలంగాణ-తిరుమలగిరి

కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ప్రభంజనం సృష్టిస్తున్న కళాశాల ఉషశ్రీ అని ఆ కళాశాల ప్రిన్సిపాల్ పాలబిందెల శ్రీనివాస్ అన్నారు.2023 - 24 విద్యా సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో ఉషశ్రీ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు అత్యధికంగా మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటారు. ఎంపీహెచ్‌డబ్ల్యూఎఫ్ కోర్సు మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను 469, జాటోత్ అనూష 429,కే.అంజలి 425,బి.సంధ్య 422 మార్కులు సాధించారన్నారు.అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో ఎంఎల్‌టీ కోర్స్ నందు 1000 మార్కులకు గాను పి. భవ్యశ్రీ 937, ఎంపీహెచ్‌డబ్ల్యూ గ్రూప్‌లో కె.స్వప్న 906 మార్కులు సాధించి జిల్లాస్థాయిలో నిలిచారన్నారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కళాశాలలో రాష్ట్రస్థాయి ఫలితాలు సాధించడం ఉషశ్రీ కళాశాలకే సాధ్యమన్నారు.అంకితభావం అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంచే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం విద్యార్థి పర్యవేక్షణలో ఉంటూ విద్యార్థులను పట్టుదలతో చదివించడమే కళాశాలకు జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో పేరొస్తుందని తెలిపారు.ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు స్కాలర్‌షిప్ సౌకర్యంతో పాటు, ఎన్ఎస్ఎస్ సౌకర్యం కల్పిస్తున్న ఏకైక కళాశాల ఉషశ్రీ అన్నారు. అలాగే మెడికల్ రంగంలో దూసుకుపోతున్న నేటి ప్రపంచంలో ఇంటర్మీడియట్ పూర్తైన విద్యార్థులకు ఉషశ్రీ కళాశాలతో పాటు పద్మావతి పారామెడికల్ కళాశాల అందుబాటులో ఉన్నదని డిప్లమా కోర్సులు డీఎంపిహెచ్ఎ, డిఎంఎల్‌టి, డిఎంఎస్‌టి, డిఆర్జిఏ, డిఇసిజి, డి ఎ ఎన్ ఎస్, డిఎంఐటి, డిఓఏ కోర్సులు ఉన్నాయన్నారు. కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, 2024 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన పదవ తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ కళాశాలలో అడ్మిషన్ పొందొచ్చన్నారు.వివరాల కోసం 9704965390,9398297769 సంప్రదించాలని కోరారు.



సుందరయ్య వర్ధంతి సభ విజయవంతం చేయాలి

నవతెలంగాణ -వేములపల్లి

నేడు మిర్యాలగూడలో సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించనున్న దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు రొండి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సభకు మండలంలోని మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు అందరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి, కోడిరెక్క వెంకన్న ,వడ్డగాని సైదులు, వీరయ్య, మల్లయ్య, మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రైతుబంధు, రైతు బీమా వర్తింప చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



కౌలు రైతులకు రైతుబంధు రైతు బీమా వర్తింపజేయాలని ఏఐటీయూసీ మండల అధ్యక్షులు మేకల శ్రీను, కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో సీపీఐ కార్యాలయంలోని రైతు సంఘం జిల్లాఅధ్యక్షులు బొల్లు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టిన విధంగా కౌలురైతులకు రైతుబంధు ఇస్తానని వాగ్దానం చేశారన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులు కాంగ్రెస్‌కు పూర్తిగా మద్దతు ప్రకటించారన్నారు.కౌలు రైతులకు ఈ వానాకాలం సీజన్‌లో రైతుబంధు, రైతు బీమా కూడా వర్తింపజేయాలని కోరారు.గ్రామాలలో ఆదర్శ రైతులను, రైతు సంఘం ప్రతినిధులను, కౌలు రైతుసంఘం ప్రతినిధులను సంప్రదించి కౌలు రైతులకు ధాన్యానికి ఇస్తున్న బోనస్‌ను కౌలురైతులకూ అమలు చేయాలని డిమాండ్ చేశారు.బ్యాంకుల్లో లోన్లు కూడా ఇచ్చేందుకు బ్యాంకర్లకు విధి విధానాలు అమలు చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసి ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ భవానికి వినతిపత్రం అందజేశామన్నారు.ఇప్పటికే సీజన్ ప్రారంభమై కౌలు రైతులు తీసుకొని వ్యవసాయ పనులు మొదలు పెడుతున్నారన్నారు.వెంటనే కౌలురైతులను గుర్తించేందుకు ప్రణాళిక తయారు చేయాలని సమావేశంలో తీర్మానించారు.ఈ సమావేశంలో కౌలు రైతులు పట్టణ కార్యదర్శి లతీఫ్, కుటుంబరావు, చిన్న వెంకట్‌రెడ్డి, కనగాల గిరి, అలవాలగురవయ్య, శ్రీను,జిల్లా పుల్లయ్య, నాగేశ్వర్‌రావు, ఉపేందర్ ,వెంకట్,బి.వెంకటేశ్వర్లు, రామారావు, వీరబాబు, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సభలు, సమావేశాలు,ర్యాలీలకు అనుమతి తీసుకోవాలి

- ఎస్పీ రాహూల్‌హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట

శాసనమండలి ఉపఎన్నికలో పోటీలో ఉన్న అభ్యర్థులు నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని ఎస్పీ రాహూల్‌హెగ్డే తెలిపారు.శనివారం స్థానిక తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లాలో శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని కోరారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనల పరిధి దాటకుండా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉంటుందన్నారు. అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, సభలు, సమావేశాలకు సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. వారి ప్రసంగాలలో ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దన్నారు.ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయొద్దన్నారు.ముందస్తు అనుమతి లేకుండా ఇతరుల ఇళ్ల గోడలపై రాతలు రాయటం,హోర్డింగులు ఏర్పాటు చేయొద్దన్నారు.సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు పెట్టరాదని కోరారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే సి- విజిల్ యాప్ ద్వారా చేయొచ్చన్నారు.

బతుకమ్మ ఘాట్‌తో పాటు మొర్సకుంట చెరువు వరకు రోడ్డు వేయించాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి జ్ఞానసుందర్

నవతెలంగాణ-మద్దిరాల

బతుకమ్మ ఘాట్ ఏర్పాటుతో పాటు మొర్సకుంట చెరువుకు బీటీ రోడ్డు వేయించాలని ప్రభుత్వాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి అన్నేపర్తి జ్ఞానసుందర్ వేడుకున్నారు.శనివారం తన సొంత గ్రామమైన రామచంద్రపురం గ్రామంలోనీ రైతులు గ్రామస్తులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.రామచంద్రపురం గ్రామం నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీ అని, ఈ చిన్న గ్రామం అన్ని రకాలుగా వెనకబడి ఉందన్నారు. గ్రామంలోని రైతులు,మహిళలు, వ్యవసాయ పనులకు వెళ్ళాలంటే వ్యవసాయ బావుల వద్ద కు సరైన దారి లేదన్నారు.మహిళలు బతకమ్మ పండుగ చేసుకోవాలంటే చెరువు దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక శాసన సభ్యులు గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే తమ నిధుల ద్వారా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.గ్రామం నుండి మొర్స కుంటకు పోయే రైతులు రోడ్డు లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ఎరువులను, పండించిన పంటను రవాణా చేయాలంటే దారి లేకపోవడంతో బస్తాలను మోయాల్సి వస్తుందన్నారు.అదేవిధంగా తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయానికి నిలయమైన బతుకమ్మ పండుగ రోజు బతుకమ్మలు వరాలు,గట్టులపై తీసుకెళ్లాలంటే వరాలు జారీ బతుకమ్మలు కిందపడిన సందర్భాలు అనేకంగా ఉన్నాయన్నారు.ఈ విషయాన్ని గత ప్రభుత్వాలకు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్తులు తెలిపారు.

వీసీల నియామకాల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వం నూతన వైస్ చాన్స్ లర్లను ఏర్పాటు చేస్తున్న సందర్భంగా సామాజిక న్యాయం పాటించి జనాభాలో 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు ఐదు యూనివర్సిటీ లకు వైస్ ఛాన్స్ లర్లుగా నియమించాలని కోరుతూ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు ఎమ్మెల్యే,ఎంపీ టికెట్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించి నీతి,నిజాయితీ కలిగిన వారిని వీసీలుగా నియమించి విశ్వవిద్యాలయాల ప్రతిష్టను కాపాడాలని అన్నారు. బంధుప్రీతి,రాజకీయ అండదండలు ఉన్న వారిని గాకుండా ఉన్నత విలువలు గలవారిని నియమించాలన్నారు.

పరిశోధనలో సృజనాత్మకతను చేర్చడం సీడీఏసీ విధి

- డాక్టర్ లక్ష్మీ ఈశ్వరి

నవతెలంగాణ-భువనగిరి

భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్శిటీ 2024 మే 17 నుండి 18వ తేదీ వరకు పరిశోధనలో సృజనాత్మకత , ఆవిష్కరణలపై 3వ అంతర్జాతీయ సదస్సును హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ఈశ్వరి, (సిడిఏసి, సెంటర్ హెడ్), (మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం), ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ రంగాలలో పరిశోధనలో సృజనాత్మకతను చేర్చడం, సీడీఏసీ విధుల గురించి వివరించారు. విశ్వనాథ్ నాయక్, మాజీ డైరెక్టర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ, (భారత ప్రభుత్వం) ఇంజనీరింగ్ ,అనుబంధ రంగాలలోని సమస్య పరిష్కార సాంకేతికతలను గురించి వివరించారు. బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్శిటీ ఛాన్సలర్, డాక్టర్ రూపా వాసుదేవన్ వినూత్న ఉత్పత్తులు, ప్రక్రియలకు దారితీసే ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనల గురించి ప్రతినిధులకు వివరించారు. వైస్-ఛాన్సలర్ డాక్టర్ నాగజ్యోతి ప్రతినిధులకు స్వాగతం పలికారు. విద్యార్థులు, అధ్యాపకులలో పరిశోధన మరియు ఆవిష్కరణలను బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం ఎలా ప్రోత్సహిస్తుందో వివరించారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలు, విదేశాల నుండి సుమారు 300 మంది ప్రతినిధులు పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఉత్తమ పేపర్ ప్రజెంటర్లకు అవార్డులు, ప్రతినిధులందరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

కండరాల క్షీణత వ్యాధి బారిన పడితే జీవితాంతం బాధాకరం

- ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



కండరాల క్షీణత వ్యాధి బారిన పడితే జీవితాంతం జీవచ్చవాలుగా బతకాల్సి రావడం బాధాకరమని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో హైద్రాబాద్‌కు చెందిన రిలయబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కండరాల క్షీణత వ్యాధి బాధితులకు సమకూర్చిన నిత్యావసర వస్తువులను ట్రస్టు ఛైర్మన్ రవితో కలిసి ఆయన చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, చండూరు, వలిగొండ మండలాలకు చెందిన బాధితులకు రెండు లక్షల విలువైన నిత్యావసర సరుకులను పంపిణీచేశారు. అనంతరం ఆర్డీఓ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కండరాల క్షీణత వ్యాధి అరుదుగా వస్తుందని, దీనికి ఇప్పటి వరకు చికిత్స లేదని, పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. బాధిత కుటుంబాలకు రిలయబుల్ ట్రస్టు ద్వారా నిత్యావసర సరుకులు అందజేయడం అభినందనీయమన్నారు. బాధితులు ఆర్డీఓకు అందించిన వినతిపత్రాన్ని తాను ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు. అమ్మానాన్నా అనాధల పుణ్యక్షేత్రం వ్యవస్థాపకులు గట్టు శంకర్ మాట్లాడుతూ బాధితులకు తన వంతు చేయూతనందిస్తానని తెలిపారు. ట్రస్టు ఛైర్మన్ తుపాకుల రవి మాట్లాడుతూ కరోనా, వరదల సమయంలో వేలాది మందికి నిత్యావసర సరుకులు, ఆహారం తమ ట్రస్టు ద్వారా అందించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఆముదాల పరమేశ్, కత్తుల బాలకృష్ణ, సుధీర్, సుక్క సుదర్శన్, వేణుకుమార్ పాల్గొన్నారు.